# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

## LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారం, జూన్ 17, 2013

13 వ శా. స. XII – II సమావేశం, వాల్యూం -- III నంబరు --
6

శక సంవత్సరం – 1935, జ్యేష్టం – 27

**MONDAY, THE 17th JUNE, 2013**

**13 L.A. XII - II SESSION, VOL— III No. - 6**

**27 - Jyeshtha, 1935 - S.E.**

#

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.


**LEGISLATURE SECRETARIAT**

**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

సభాపతి : శ్రీ నాదెండ్ల మనోహర్

ఉప సభాపతి : శ్రీ మల్లు భట్టి విక్రమార్క

అధ్యక్షుల పేర్ల పట్టిక ః శ్రీ పి. కిష్టా రెడ్డి
శ్రీ జి. వెంకట శేషు
శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగా
రావు
శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి
శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్

కార్యదర్శి ః శ్రీ ఎస్. రాజ సదారాం

ఉప కార్యదర్శులు ః శ్రీమతి వి.గిరిజాసుందరి
శ్రీ కె. సత్యనారాయణ రావు
శ్రీ జి. వెంకటకృష్ణ
శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు
శ్రీమతి వై. వెంకట రమణమ్మ

సహాయ కార్యదర్శులు ః శ్రీ వి. నరసింహాచార్యులు
శ్రీమతి టి. సుశీల
శ్రీ జె. రామలింగేశ్వర రావు
శ్రీ హెచ్. ఎ. షఫీ
శ్రీ ఎం. విజయ రాజు
శ్రీ వి. రమేష్ కుమార్
శ్రీ పి. వి. సుబ్బారెడ్డి
శ్రీ టి. బి. జయచందర్
శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
శ్రీ సూరజ్ బహదూర్
శ్రీ కె. రాజ్ కుమార్

శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
శ్రీ ఎస్. రామ నరసింహం
శ్రీమతి టి. సత్యవేద కుమారి
శ్రీమతి ఎ. చంద్రభాగ
శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి
శ్రీమతి పి. శివదీక్ష

చీఫ్ రిపోర్టర్ : శ్రీ బి.ప్రభాకర్ రావు

-------------

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## ( 13వ శాసన సభ )

(12వ సమావేశపు రెండవ సమావేశము : 12వ రోజు)

... ....సోమవారం, జూన్ 17, 2013

సభ ఉ. గం.9.00 లకు ప్రారంభమైనది

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

2. ప్రకటన

కమిటీ హాలులో నేత్ర పరీక్షలు నిర్వహించుట గురించి

3. సభా కార్యక్రమము

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధం –1)

5. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధం – 2)

6. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

7. సభా కార్యక్రమము

8. ప్రభుత్వ తీర్మానము

టి.ఆర్.ఎస్. మరియు బి.జె.పి. సభ్యులను రెండు రోజులు సస్పెండ్ చేయుట గురించి

9. సభా కార్యక్రమము (కొనసాగింపు)

10. 2013-14 సం॥ నికి

గృహ నిర్మాణం, సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, వెనకబడిన తరగతుల సంక్షేమం, మైనారిటీ సంక్షేమం, మహిళా మరియు శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమ శాఖలకు చెందిన డిమాండ్లపై చర్చ

11. ప్రకటన

18వ తేదీ సాయంత్రం ప్రభుత్వ బిల్లులపై చర్చించుట గురించి

-------

ఉ.9.00

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## సోమవారం, జూన్ 17, 2013

***

**(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

***

(తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు "తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నిమిత్తం శాసనసభలో తీర్మానం చేయాలని, తెలంగాణ మంత్రులారా ఉద్యమకారుల నిర్బంధాన్ని ప్రశ్నించండి, అరెస్టులతో తెలంగాణ ఉద్యమాన్ని ఆపలేరు, విద్యార్థులు, యువకులు బలిదానాలు చేస్తున్నారు, we demand for Telangana అని వ్రాసి ఉన్న ప్లకార్డులను చేతబూని జై తెలంగాణ, జై జై తెలంగాణ, శాసన సభలో తెలంగాణ తీర్మానాన్ని – ప్రవేశపెట్టాలి" అంటూ నినాదాలు చేస్తూ స్పీకర్ పోడియం వద్దకు రాసాగారు)

MR. SPEAKER: Let me read out the various notices given for Adjournment Motions.

(పోడియం వద్దనున్న తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు జై తెలంగాణ, జై జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

ఒక్క నిమిషం. దయచేసి నన్ను వాయిదా తీర్మానాలను చదవనీయండి.

ఈనాటి వాయిదా తీర్మానాలు.

(01) ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సభ్యులు, ఉద్యోగ నియామకాలలో జరుగుతున్న ఆరోపణల గురించి **శ్రీ మోత్కుపల్లి నర్సింహులు గారు మరియు ఇతరులు** ఇచ్చిన వాయిదా తీర్మానం – తిరస్కరించడమైనది.

(02) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై శాసన సభలో తీర్మానం చేయుట గురించి **శ్రీ ఈటెల రాజేందర్ గారు మరియు ఇతరులు** ఇచ్చిన వాయిదా తీర్మానం – తిరస్కరించడమైనది.

(03) రైతులకు సకాలంలో విత్తనాల సరఫరా మరియు ఎరువుల ధరల పెంపుదల గురించి **శ్రీమతి వై.ఎస్.విజయమ్మ గారు మరియు ఇతరులు** ఇచ్చిన వాయిదా తీర్మానం – తిరస్కరించడమైనది.

(04) చలో అసెంబ్లీ కార్యక్రమం సందర్భంగా జరిగిన అరెస్టులు, బైండోవర్‌ల గురించి **శ్రీ గుండా మల్లేష్ గారు మరియు ఇతరులు, శ్రీ ఎండ్ల లక్ష్మీనారాయణ గారు మరియు డా. నాగం జనార్థన్ రెడ్డి గారు** ఇచ్చిన వాయిదా తీర్మానం – తిరస్కరించడమైనది.

(05) రాష్ట్రంలోని గ్రామ రెవెన్యూ సహాయకుల సర్వీసు నిబంధనల గురించి **శ్రీ జూలకంటి రంగారెడ్డి గారు** ఇచ్చిన వాయిదా తీర్మానం – తిరస్కరించడమైనది.

ఈనాటి పై ఐదు వాయిదా తీర్మానాలను తిరస్కరించడమైనది.

(తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యులచే నినాదాల కొనసాగింపు)

(వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ తమ స్థానాల్లో నిలబడి "రైతుకు గిట్టుబాటు ధర 20% – పెరిగిన యూరియా ధర 300%, పెంచిన సబ్సిడీ విత్తనాల ధరలను వెంటనే తగ్గించాలి, రైతులకు మేలు ఏది" అని వ్రాసి ఉన్న ప్లకార్డులను చేతబూని సభాపతికి వైపుకు చూపిస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాల్లో నిలబడి "అక్రమాల పుట్టగా మారిన ఎపిపిఎస్‌సి, ప్రభుత్వ సర్వీస్ కాదు – కాంగ్రెస్ సర్వీస్, ఎపిపిఎస్‌సి సభ్యులను వెంటనే తొలగించాలి, ఎపిపిఎస్‌సిని ప్రక్షాళన చేయాలి" అని వ్రాసి ఉన్న ప్లకార్డులను చేతబూని సభాపతి వైపుకు చూపిస్తూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

You are all agreed during the previous Floor Leaders Meeting that you will cooperate from today onwards. ఈ రోజు నుంచి సభ సజావుగా జరిగేందుకు సహకరిస్తామని గత ఫ్లోర్ లీడర్స్ సమావేశంలో అందరు చెప్పారు. సభ జరగడానికి దయచేసి సభ్యులు సహకరించాలి. ప్రతి రోజు సభను వాయిదా వేసుకుంటూ పోతే మనం ప్రజలకు ఎంత వరకు ఉపయోగపడగలమో చెప్పండి. దయచేసి సభ్యులందరూ ఆలోచించండి. సోమవారం నుంచి సభా కార్యక్రమాల్లో పాల్గొంటామని మీరందరూ ఫ్లోర్ లీడర్స్ సమావేశంలో హామీ ఇచ్చారు. దయచేసి సహకరించండి.

(తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యుల నినాదాల కొనసాగింపు)

ఒక్క నిమిషం. ఒక ప్రకటన చేయాలి.

## ప్రకటన

### కమిటీ హాలులో నేత్ర పరీక్షలు నిర్వహించుట గురించి

ఈ రోజు, రేపు శాసనసభ ఆవరణలోని కమిటీ హాలు నం.3లో డా. శ్రీ ఎల్.వి. ప్రసాద్ గారి నేత్ర సంస్థ ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో నేత్ర పరీక్షలు నిర్వహించబడును. దయచేసి గౌరవ సభ్యులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరుకుంటున్నాను.

అదే విధంగా గత ఫ్లోర్ లీడర్స్ సమావేశంలో వివిధ పక్ష నాయకులందరూ సోమవారం నుంచి సభ సజావుగా జరిగేందుకు తప్పకుండా సహకరిస్తామని మాట ఇచ్చారు. దయచేసి సహకరించండి. ఇప్పుడు సభను కొద్ది సేపు వాయిదా వేస్తున్నాను. I will call for a Floor Leaders Meeting now. Please come and attend the meeting and please try to sort out the issue.

Now, the House is adjourned for Half-an-Hour.

**(The House then adjourned at 9.09 a.m. to meet again after Half-an-Hour)**

మ.12.20

(The House re-assembled at 12.24 P.M of the Clock of the House and the Hon'ble Speaker was in the Chair.)

## సభా కార్యక్రమము

(As soon as the House re-assembled the Hon'ble Members belonging to TRS rushed towards the Podium of the Hon'ble Speaker and began raising slogans.)

(తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు " జై తెలంగాణ – జై జై తెలంగాణ" అంటూ స్పీకర్ పోడియం వద్దకు వచ్చి నినాదాలు చేయసాగారు, "తెలంగాణ మంత్రులారా ఉద్యమకారుల నిర్బంధాన్ని ప్రశ్నించండి", "తెలంగాణ ఏర్పాటుకై శాసనసభలో వెంటనే తీర్మానం చేయాలి", "అరెస్టులతో తెలంగాణ ఉద్యమాన్ని ఆపలేరు" "తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకోసం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ రాష్ట్ర శాసన సభలో తీర్మానం చేయాలి", "తెలంగాణ అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యం ఖూనీ" అని, తెలంగాణా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి అంటూ నినాదాలు చేయసాగారు)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధం –1)

MR. SPEAKER: LAQ No.84 (6360) is postpone. Remaining questions are deemed to have been answered (81 (6414), 82 (6333), 83 (6020), 85 (6145), 86 (6133), 87 (6197), 88 (5880), 89 (6287) & 90 (5871)).

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధం –2)

All the Papers included in the Agenda are deemed to have been laid.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

1. <u>12th Annual Report of the Central Power Distribution Company of A.P Ltd for 2011-12:</u>

   "A copy of the 12th Annual Report of the Central Power Distribution Company Limited
   for the year 2011-2012, as required under Section 619-A of the Companies Act, 1956."

2. <u>42nd Annual Report of the New & Renewable Energy Development Corporation of A.P Limited for the year ended 31st March, 2011:</u>

   "A copy of the 42nd Annual Report of the New & Renewable Energy Development Corporation of Andhra Pradesh Limited for the year ended 31st March, 2011, as required under Section 619-A of the Companies Act, 1956."

3. <u>48th Annual Report and Accounts of A.P. Mineral Development Corpn., Ltd., for the Year ended 31st March, 2009:</u>

   "A copy of the 48th Annual Report and Accounts of the Andhra Pradesh Mineral Development Corporation Limited for the year ended 31st March, 2009, as required
   Under Section 619-A (3) of the Companies Act, 1956."

(Slogans)

## సభా కార్యక్రమము

Please co-operate. దయచేసి సభ్యులందరూ సహకరించండి. Please co-operate. Please co-operate.

(Slogans)

I request the Hon'ble Members to please co-operate. దయచేసి మీ స్థానాల్లో మీరెళ్లి కూర్చోండి. Minister for Finance.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (ఆర్థిక శాఖా మంత్రి)ః అధ్యక్షా! తమరి ద్వారా గౌరవ సభ్యులను, టి.ఆర్.ఎస్ పక్ష నాయకులను కోరేదేమంటే బి.ఎ.సి.లో జరిగినటువంటి చర్చల ప్రకారం సభలో ప్రతి విషయాన్ని చర్చించడానికి అవకాశం ఉంది. ప్రభుత్వం నుంచి మేము కూడా విజ్ఞప్తి చేశాము. ఏ విషయం మీదనైనా సభాపతిగారి అనుమతితో సభలో అజెండాలోని విషయాలన్నిటిపైనా చర్చించి ప్రభుత్వం సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని చెప్పడం జరిగింది. అదే విధంగా గౌరవ సభ్యులను

కోరేదేమంటే సభను సజావుగా జరుపుకుందాం, గడచిన వారం రోజుల్లో డిమాండ్స్ మీద చర్చించడానికి కాని, అనేక అంశాల మీద ప్రతిపక్ష పార్టీలు, ప్రభుత్వ పక్షం నుంచి వచ్చిన అనేక సమస్యలను చర్చించి, పరిష్కరించుకుందామని పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాను. గడచిన ఐదు రోజులు సభ జరగకుండా పోయింది. ఈరోజు నుంచి 21వ తారీకు వరకు సభ జరుగవలసి ఉంది. చివరగా అప్రాప్రియేషన్ బిల్లు పాస్ చేసుకోవలసిన అవసరం ఉంది. అదే కాకుండా ప్రభుత్వానికి సంబంధించి పన్నెండు బిల్లులు కూడా ఉన్నాయి. 8 రోజులపాటు డిమాండ్స్‌పై సభలో చర్చించుకోవాలి. డిపార్ట్‌మెంటల్లీ రిలేటెడ్ స్టాండింగ్ కమిటీలను ఏర్పాటు చేసుకుని బడ్జెట్ పద్దులపైన చర్చించుకోవడం జరిగింది. నెల రోజుల పాటు సదరు కమిటీలు చేసిన సిఫార్సుల నివేదికలను సభలో ప్రవేశపెట్టడం కూడా జరిగింది. వాటన్నింటి పైన చర్చించవలసిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల విషయంలో సభ్యులందరం బాధ్యతగా వ్యవహరించవలసిన అవసరం ఉంది. అన్ని విషయాల పైన చర్చించడానికి, సభ సజావుగా జరిగేందుకు తోడ్పడాలని సభ్యులందరిని మరొక్కసారి అభ్యర్థిస్తున్నాను. మరీ ముఖ్యంగా టి.ఆర్.ఎస్ పక్ష నాయకుల్ని, డా. నాగం జనార్ధన్‌రెడ్డి గారిని సభను నడపడంలో సహకరించవలసిందిగా కోరుతున్నాను.

(నినాదాలు కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ః సభ సజావుగా జరిగే విషయానికై వివిధ పక్ష నాయకులతో దాదాపు మూడు గంటల పాటు చర్చించడం జరిగింది. ఆ విషయంలో సహకరించిన సభ్యులందరికి నా కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను.

(నినాదాలు కొనసాగింపు)

దయచేసి మీరు సహకరించండి. మీ స్థానాలకు మీరు వెళ్లి కూర్చోండి. సభను జరగనివ్వండి. శుక్రవారం జరిగిన మీటింగ్‌లో సోమవారం నుంచి సభను సజావుగా జరుపుకుందామని మీరందరూ హామీ ఇచ్చారు. దయచేసి మీరు సహకరించాలి.

(నినాదాలు కొనసాగింపు)

Please co-operate. దయచేసి సహకరించండి.

(Slogans)

Please co-operate. దయచేసి సహకరించండి. I request the Minister for Finance to please move the motion.

మ.12.30

MR. SPEAKER: Now, I request the Minister for Finance to move the motion.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులను సహకరించమని, ఈ సభను సజావుగా నడపడానికి వారి పూర్తి సహకారం అందించాలని అనేక దఫాలుగా ప్రభుత్వం తరపున పదే పదే అభ్యర్థించినప్పటికీ, వారు సహకరించకుండా, ఈ సభను సజావుగా జరపడంలో వారి సహకారాన్ని అందించకుండా ఈ విధంగా సభను డిస్టర్బ్ చేస్తున్నటువంటి పరిస్థితుల్లో ఈ మోషన్‌ను మూవ్ చేయడం బాధాకరమైనా తప్పని పరిస్థితుల్లో, రాష్ట్ర ప్రజల యొక్క సమస్యలను చర్చించడానికి గాను మీ ద్వారా మోషన్ మూవ్ చేయడానికి అనుమతించమని కోరుతున్నాను. Sir, I beg to move:

## ప్రభుత్వ తీర్మానము

### టి.ఆర్.ఎస్. మరియు బి.జె.పి. సభ్యులను రెండు రోజులు సస్పెండ్ చేయుట గురించి

"That under Sub-Rule 2 of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members named by the Hon'ble Speaker may be suspended from the Service of the House for two days."

**Sarvasri**

1.M.Bikshapathi
2.K.Eashwar
3. Gampa Govardhan
4. Jupally Krishna Rao
5. N.Odelu
6.Dr.T.Rajaiah
7.Etala Rajender
8.Jogu Ramanna
9.Chennamaneni Ramesh
10.E.Ravinder Reddy
11.K.Sammaiah
12.P.Srinivas Reddy
13.K.Taraka Rama Rao
14 K.Vidyasagar Rao
15.D.Vinaya Bhaskar
16.G.Kishan Reddy
17.E.Lakshminarayana
18. Y.Srinivas Reddy
20.Dr.Nagam Janardhan Reddy

MR. SPEAKER: Motion moved. Now, the question is:

“the following Members named  may be suspended from the Service of the House for two days.”

**Sarvasri**

1.M.Bikshapathi
2.K.Eashwar
3. Gampa Govardhan
4. Jupally Krishna Rao
5. N.Odelu
6.Dr.T.Rajaiah
7.Etala Rajender
8.Jogu Ramanna
9.Chennamaneni Ramesh
10.E.Ravinder Reddy
11.K.Sammaiah
12.P.Srinivas Reddy
13.K.Taraka Rama Rao
14 K.Vidyasagar Rao
15.D.Vinaya Bhaskar
16.G.Kishan Reddy
17.E.Lakshminarayana
18. Y.Srinivas Reddy
20.Dr.Nagam Janardhan Reddy

(Pause)

The motion was adopted and the aforesaid Members were suspended from the Service of the House for two days.

I request the suspended Members to please leave the House.

(టిఆర్ఎస్ సభ్యులు "తెలంగాణ మంత్రులారా ఉద్యమకారులను నిర్బంధించడాన్ని ప్రశ్నించండి", "అరెస్టులతో తెలంగాణ ఉద్యమాన్ని ఆపలేరు", "పార్టీలన్నీ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి" అని వ్రాసి ఉన్న ప్లకార్డులను అధ్యక్ష స్థానం వైపు ప్రదర్శిస్తూ జై తెలంగాణ – జై తెలంగాణ అంటూ స్పీకర్ పోడియం వద్ద నినాదాలు చేయసాగారు. టిఆర్ఎస్ సభ్యులతోబాటు పోడియం వద్ద నున్న  బిజేపి సభ్యులు కూడా "తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకోసం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని’’  ‘‘ రాష్ట్ర శాసన సభలో తీర్మానం చేయాలి", "తెలంగాణ అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యం ఖూనీ" అని వ్రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ 'అసెంబ్లీలో తెలంగాణ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి' 'ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి' అని నినాదాలు చేయసాగారు.)

(At that juncture, some of the Hon'ble Members who were suspended left the House and some of the suspended Hon'ble Members were carried away out of the House by the Marshals.)

## సభా కార్యక్రమము (కొనసాగింపు)

SRI P. ASHOK GAJAPATHI RAJU (Vizianagaram): Sir, it is a great pain. For the past four years we have been representing the people of the State. Sir, this is the House of the people and the majority here, according to our Constitution, forms the Government. They are collectively responsible to this august House and through this House to the people. For the past four years this accountability has been just jettison. Sir, being the people's House, the delegation of people is not permitted here. There are unreasonable restrictions. Reasonable restrictions anyone can understand. In the past leaders could interact with the press in the House. To make this House accountable T.V. live programmes are opened here. Unfortunately the way it has been done within the past few years has become like a censorship. Sir, allotment of time in proportion to the strength of the party is parliamentary practice. Unfortunately, that has, also, not been given the way in which it has to be given. Sir, in the Opposition we are not able to even place our thoughts or make our presentation through you to the Government uninterruptedly. We are subjected to a lot of uncharitable remarks. In fact, the number of days we are sitting has been reduced substantially and the number of hours we work - even that has, also, been given a go by. Sir, we are together expected to reflect the ambitions of the people. Sir, with pain and anguish we submitted a letter to you a few days back. Unfortunately, nothing has been addressed. Sir, let us not make the democracy a mockery. There are too many problems of the people and some of which are created by the Government. Some of them are created by nature. This is the level of thinking we are showing in this House. Sir, that's why I am appealing to you that we have to have a time indicator. Our timings are fixed as per the Indian Standard Time. Here it has become stretchable time only on non controversial issues. Some type of discussion we are able to have like S.C. S.T. Sub-Plan. The Government is trying to mislead the people saying that we are against it. Sir, we have to respect one another. In a democracy there will be different views but we have to respect one another. When we demonstrate in-tolerably, it is nothing

but degrading democracy. Fortunately, Sir, you are the repository of this House. You have to enforce the Constitution of India in its letter and spirit. We understand your difficulties. When you work with the Government which is demonstrating visibly in an undemocratic way of functioning you have to exercise restraint. It is for you to run this House. There will be difficulties. The leaders of the House give assurances in your presence which are unimplemented. We believe that the BAC has to make this House accountable and a reality to address ourselves to the concerns of the people and see that they get reflected in the House. When it just gets away with a lip sympathy then there is no reality. This is not the way to run the House, Sir. Three Chief Ministers have come through and we were given assurances that the House will discuss like an open House. But, even those assurances have gone to the winds. This is not the way to run the House, Sir. Therefore, in protest and in anguish I protest but sit-down, Sir.

మ.12.40

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ)ః అధ్యక్షా, అసెంబ్లీ సమావేశాలు ఈ రకంగా జరుగుతుండడం చాలా బాధాకరంగా ఉంది. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు చనిపోయిన రోజు నుంచి శాసనసభ జరుగుతున్నటువంటి తీరు గాని రాష్ట్రంలో అనిశ్చితమైన పరిస్థితి ఏర్పడింది. దానికి ప్రధాన కారణం ప్రభుత్వ తీరు. రాష్ట్రంలో ఇలాంటి అనిశ్చిత పరిస్థితిని ఏర్పరచి, ఏ సమస్యకూ పరిష్కారం చూపకుండా, గత నాలుగు సంవత్సరాలుగా శాసనసభలో ప్రజా సమస్యలు చర్చించడానికి అవకాశం రావడం లేదు. ప్రజల ధనాన్ని వృధా చేస్తూ, గంటల కొద్ది సమయం వృధా చేసుకొని సభను వాయిదా వేసుకుంటూ పోవడానికి మనకు హక్కు ఎవరిచ్చారు? ఈ శాసనసభలో ప్రజలు అసహ్యించుకొనే పరిస్థితి కల్పిస్తున్నారు. మొదటగా శాసనసభ్యులైన వారు కనీసం మాట్లాడడానికి కూడా అవకాశం లేని పరిస్థితి ఉంది. ఇలాంటి పరిస్థితిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ రోజు జరిగిన సంఘటనలు గాని, అదే విధంగా ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ అనిశ్చిత పరిస్థితికి ఫుల్‌స్టాప్ పెట్టాలి. గత నాలుగు సంవత్సరాల నుంచి రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది. ఈ పరిస్థితులకు ఫుల్‌స్టాప్ పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలియజేస్తూ, వైఎస్ఆర్ పార్టీ తరపున నిరసన తెలియజేస్తున్నాను.

శ్రీ జి.మల్లేశ్ (బెల్లంపల్లి)ః అధ్యక్షా, చాలా బాధాకరమైన పరిస్థితులలో మన శాసనసభ నిర్వహించబడుతోంది. ప్రధానంగా రాష్ట్రంలో అనేకమైన ప్రజా సమస్యలు పేరుకుపోయి ఉన్నాయి. కరవు వలన రైతుల సమస్యలు, కష్టాల్లో ఉన్న కార్మికుల సమస్యలు, ఉద్యోగుల, అసంఘటిత రంగ కార్మిక

సమస్యలు,  అభివృద్ధికి సంబంధించిన సమస్యలు, అవినీతికి సంబంధించిన విషయాలు, ఇలా చాలా సమస్యలు పేరుకుపోయినవి. అవినీతిపరుల విషయాలు అనేకం వెలుగులోకి వస్తున్నాయి. ఇవన్నీ శాసనసభలో చర్చించాల్సిన అవసరం ఉంది. అవన్నీ ఈ ప్రత్యేకమైనటువంటి కారణాల వల్ల గత నాలుగు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వం గాని, రాష్ట్ర శాసనసభ గాని సరైన, సక్రమమైన పద్ధతులలో నడవడం లేదనే విషయం మనకు తెలుసు. ప్రజాస్వామ్య పద్ధతిలో మనం పరిపాలనను కొనసాగిస్తున్నాం. బ్రిటీషు పరిపాలనలో కూడా స్వాతంత్ర్య సమరయోధులు సభలు పెట్టుకుంటామంటే అనుమతి ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్లు సైతం బహిరంగ సభలు నిర్వహించడానికి అనుమతిచ్చారు. ఎక్కడా ఏ సంఘటనలు జరగలేదు.  ప్రజాస్వామ్య బద్ధంగా మేము సభ జరుపుకుంటామని జెఏసి దరఖాస్తు చేసుకుంది. బాధ్యత కలిగిన జాతీయ పార్టీలు సీపీఐ, బీజేపి, టీఆర్ఎస్ పార్టీలు, ఇతర ప్రజాస్వామ్య వాదులంతా వచ్చి ముఖ్యమంత్రి గారిని  అభ్యర్థించాం. ఇంత ముఖ్యమైనటువంటి సంఘటన మీద హోం మంత్రి, డీజీపి, గవర్నర్ గారిని కలిశాం.  ఎటూ తేల్చకుండా ఇవాళ బ్రిటీష్ వాళ్ళను మించేపోయే పద్ధతిలో ఈ ప్రభుత్వం ప్రవర్తించడం ప్రజాస్వామ్యానికే గొడ్డెలిపెట్టు అని ఈ సందర్భంగా చెప్పదలచుకున్నాను. ప్రధానంగా పోలీసులతోనే రాజ్యాధికారం నిర్వహిస్తామనే భావన ఈ ప్రభుత్వానికుంటే ఇది నియంతృత్వ పోకడ తప్ప, ప్రజాస్వామ్య పోకడ కాదని చెబుతున్నాను. తెలంగాణ సమస్య ముఖ్యమైనటువంటి సమస్య. 1000 మంది యువజన విద్యార్థులు తెలంగాణ కోసం ఆత్మ బలిదానాలు చేసుకున్నారు. 1000 మంది చనిపోతే ఈ శాసనసభలో మాట్లాడాల్సిన  అవసరం లేదా అధ్యక్షా? ఈ  శాసన సభలో దాని గురించి చర్చించి ఒక నిర్ణయం తీసుకోవాలా వద్దా అధ్యక్షా? వారికి అధికారం లేకున్నా, మనం తీర్మానం చేసి పంపే ధైర్యం ఎందుకు ఉండకూడదు? వీగిపోతే వీగిపోనీ మాకైతే అభ్యంతరం లేదు. కాని కేంద్రానికి రాసి పంపడానికి ఓటింగ్ తీసుకోవాల్సిన అవసరం లేదా? దాన్ని నిరాకరించడమనేది సముచితం కాదని అంటున్నాము.  అయితే ఇలాంటి అప్రజాస్వామిక పద్ధతులలో శాసనసభ నడవడమనేది చాలా బాధాకరమైన పరిస్థితి. ఏమైనప్పటికైనా మొన్న 'ఛలో అసెంబ్లీ'  కార్యక్రమం జరిగినప్పుడు తెలంగాణ జిల్లాల్లో పోలీసు రాజ్యం 'మినీ ఎమర్జెన్సీ' లాగా ప్రభుత్వం నిర్విహించింది. ఇళ్ళల్లో నిద్రిస్తున్న వాళ్ళను తెల్లవారుజామున అరెస్టు చేసి బైండోవర్ చేశారు. కొంతమందిని పోలీసు స్టేషన్లలో అడ్రసు లేకుండా చేసింది, కొంతమంది ముఖ్యులను మాయం చేసింది. ఇవన్నీ అప్రజాస్వామికమైన  చర్యలు. మాది ఒక జాతీయ పార్టీ. హైదరాబాదులో భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్‌కు  పోలీసులు తెల్లవారుజామున వచ్చి, టైపిస్టులను, సిబ్బందిని, నాయకులను కొట్టారు.  వారిలో ఒకరికి చేయి విరిగిపోయి, ఒకరికి కన్ను పోయే పరిస్థితి వచ్చింది. ఇది పద్ధతా అధ్యక్షా? తెలంగాణాను, ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసే పద్ధతిలో ముఖ్యమంత్రి ప్రవర్తిస్తున్నారు. ఇది మంచి సాంద్రదాయం కాదు, ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన సాంప్రదాయం. శాసనసభలో తెలంగాణ సమస్య మీద తీర్మానం చేయకపోవడం, ప్రజల గొంతును నొక్కేసే చర్యలకు నిరసనగా సీపీఐ పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(సభ్యులు తమస్థానంలో కూర్చున్నారు)

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ)ః అధ్యక్షా, గత నాలుగు సంవత్సారాల నుండి తెలంగాణ అంశంపైనే ఎటూ తేల్చకపోవడం వల్ల రాజకీయమైన అనిశ్చితి ఏర్పడి, శాసనసభను నడిపించడానికి ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వాన్ని నడిపించడానికి కూడా చాలా సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రాంతాల వారీగా మంత్రులు, ఎంఎల్ఏలు ఒకరిపై ఒకరు మాట్లాడుకొనే పరిస్థితి వస్తోంది. సభ్యులు రాజీనామాలు చేయడం, మళ్ళీ ఎన్నికలు, మళ్ళీ రాజీనామాలు, సస్పెన్షన్లు, సభ వాయిదాలు ఈ శాసనసభలో తప్ప రాష్ట్ర శాసనసభ ఏర్పడినప్పటి నుంచి ఎప్పుడూ చూడలేదు. వీటిన్నన్నింటికీ మూల కారణమేమంటే తెలంగాణ అంశంపైన ఒక స్పష్టమైనటువంటి వైఖరి తీసుకోకపోవడం. కేంద్రంలో, రాష్ట్రంలో జాతీయ పార్టీ అయిన కాంగ్రెసు అధికారంలో ఉంది. ఒక రాజకీయ అంశంపైన ఒక పార్టీ నిర్ణయం తీసుకోవడానికి కొన్ని ఇబ్బందులు ఉండవచ్చు. ఒక నిర్ణయం తీసుకుంటునప్పుడు మంచి, చెడులు ఉంటాయి. అయినా కూడా, ఇంత కాలం ఏ నిర్ణయం తీసుకోకుండా నాన్చుడు ధోరణి అవలంబించడం వల్లనే ఈ సమస్య జటిలమవుతున్నది. ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశంలో కేంద్ర హోం మంత్రి షిండే గారు స్పష్టంగా చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి గారితో మేము కూడా ఉన్నాం. తెలంగాణ అంశంమీద ఇది చివరి సమావేశం, నెల రోజుల్లోపల పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మొదటి విడత బడ్జెట్ సమావేశాలు ఈ సమస్యతోటే నడపలేకపోయాం. రెండవ విడత బడ్జెట్ సమావేశాలు గత నాలుగైదు రోజుల నుండి నడపలేకపోతున్నాం ఈ రోజు కూడా అదే పరిస్థితి వచ్చింది.

మ.12.50

దయచేసి ఇప్పటికయినా ఒక స్పష్టమైన వైఖరిని తెలియచేసినట్లయితే ఈ రాష్ట్రం బాగుపడుతుంది. ప్రభుత్వం, శాసన సభ నడవాలన్నా, ఈ కార్యక్రమాలన్నీ సాఫీగా నడవాలన్నా, తెలంగాణా అంశంతో మీద ముడిపడి ఉంది కాబట్టి త్వరగా తెలియచేయాలి. కానీ నేటి వరకూ చెప్పడం లేదు. దాని వల్ల ఈ పరిస్థితి వస్తోంది. ఆ నాన్చుడు ధోరణి వల్ల ఈ నష్టం జరుగుతోంది. దీనికిగాను ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి. కాబట్టి దీనిని నిరసిస్తూ, కూర్చుంటున్నాను.

డా. జయ ప్రకాశ్ నారాయణ (కూకట్‌పల్లి)ః అధ్యక్షా, ఈ 13వ శాసన సభ చాలా వరకూ నిర్వీర్యం అయింది. ఈ సభలో సగం మంది తొలిసారిగా ఎన్నిక అయిన వారున్నారు. పార్టీలకు అతీతంగా, మీ ఛాంబర్స్‌లో, బయట లాబీలలో ఎందుకు ఈ సభకు ఎన్నిక అయ్యామా అని చాలా సందర్భాలలో చాలా మంది సభ్యులు బాధ పడిన పరిస్థితి ఉంది. తాత్కాలిక రాజకీయ లబ్ధి కోసం, రాజకీయ ఎత్తుగడ కోసం సభను, సభా ప్రతిష్టను, సభ పని చేసే తీరును మంట కలపడం జరిగింది. ఆ పార్టీ, ఈ పార్టీ అని చెప్పడం లేదు. దీనికి గాను అందరూ బాధ్యత తీసుకోవాలి. దీని పర్యవసానం ప్రజలలో సభ నగుబాటు

అవుతుంది. ప్రజా సమస్యలు దెబ్బ తింటున్నాయి. ఇంగ్లీష్‌లో ఒక సామెత ఉంది.''Past sins last long shadows "గతంలో చేసిన పాపాలు ఉంటాయి. ఆ పాపాలు ఎంత పెద్ద మనుషులు చేస్తే, దాని ప్రభావం అంత గట్టిగా ఉంటుంది. దాని పర్యవసానం సమాజం మీద దీర్ఘకాలంగా ఉంటుంది. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి సభ్యులు ప్రజల ముందుకు వెళ్లి చాలా కష్టపడి ఎన్నిక అయి వస్తున్నారు. ఈ సభ ద్వారా నాలుగు సంవత్సరాల కాలంలో 66 మంది కొత్తగా బై ఎలక్షన్స్‌లో ఎన్నికయ్యారు. దేశ చరిత్రలోనే ఈ రికార్డ్ మన రాష్ట్రానికే దక్కుతుంది. వీరు ప్రజల ముందుకు పోవడం, వారి ముందు తిట్లు తినడం, వారికి నచ్చ చెప్పడం, ఓట్లు పొందడం ఇక్కడికి రావడం, ఇంతా చేసాక సభ నడపకపోవడం ఎందుకు? ఎన్నికలు, ఓట్లు, వ్యయ ప్రయాసలు ఎందుకు? ఈ సభ సర్వోన్నతమైనది. ప్రభుత్వాన్ని ఉత్పత్తి చేసేదే ఈ సభ నుండే. ప్రభుత్వాన్ని జవాబుదారీ చేసే బాధ్యత సభది. సభ పట్టించుకోకపోతే ప్రజాస్వామ్యం మొత్తం నిర్వీర్యం అవుతుంది. మన రాష్ట్రంలో జరుగుతున్నది అదే. ఈ నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లోనూ సభ నడవడం ప్రతీ పార్టీకి ఎత్తుగడగా ఉండాలి. సభను ఆపడం ఎత్తుగడగా ఉండరాదు. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ ఎవరైనా కావచ్చు. ఎన్ని డిమాండ్లైనా ఉండవచ్చు. దానిని సభలో ప్రకటించాలి. శాంతియుతంగా చర్చలు జరగాలి.

వాస్తవాల ఆధారంగా, హేతుబద్ధంగా, ప్రజాస్వామ్యబద్ధంగా చర్చ జరిగి దానిని బట్టి నిర్ణయాలు తీసుకొని వాస్తవాలుంటే, వాటిని అంగీకరించే తత్త్వం మెజారిటి పక్షానికి ఉంది. మెజారిటి పక్షం ఏమి నిర్ణయం చేసినా మనం కట్టుబడి ఉండాలి. చివరకు నచ్చకపోతే, ప్రజల దగ్గరకు వెళ్లి, వచ్చే ఎన్నికలలో తేల్చుకుంటాము. అలా ఏమిటో చెప్పే పరిస్థితి ఉంది. చివరకు ఇక్కడ చాలా మందికి, పిల్లలు, కొందరికి మనవళ్లు, మనవరాళ్లు ఉన్నారు. వారు కూడా అసెంబ్లీలో మీరు ఏమి చేస్తున్నారని నిలదీసే పరిస్థితి ఉంది అధ్యక్షా? సభ గౌరవంగా నడిచేందుకుగాను, మీ ద్వారా సభా నాయకులను, ప్రతిపక్ష నాయకులను మిగిలిన పార్టీ నాయకులను ప్రత్యేకంగా కోరేదేమంటే, వచ్చే తొమ్మిది నెలల కాలం అయినా ఈ సభ గట్టిగా నడవడం కోసం, ఏ విధంగా నిర్ధేశించుకున్నా, ఎన్ని రకాల విభేదాలున్నా సభ బాగా నడుస్తుందని ఆశిస్తున్నాను. రూ.1,60,000 కోట్ల బడ్జెట్ ఉంటే, ఇంతవరకూ మీ పుణ్యమా అని ప్రభుత్వం ఒప్పుకున్నందుకు కమిటీలలో చర్చ జరిగింది తప్ప ఈ సభలో కనీసం రూ.1,60,000 కోట్లకి సంబంధించి చర్చ జరగలేదు. ప్రజలు దీనిని హర్షించరు. సభ నడవాలి. లేనట్లయితే రాష్ట్రం నష్టపోతుంది. ప్రజలు నష్టపోతారు. పార్టీలు దెబ్బతింటాయి. ఇందుకుగాను అందరూ కలిసి వస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి ః అధ్యక్షా....

శ్రీ ఎం. నర్సింహులు ః మా పార్టీ నుండి మాట్లాడతారు.

మిస్టర్ స్పీకర్ ః ప్రతీ పార్టీకి ఒక అవకాశం ఇచ్చాను. ఫైనాన్స్ మినిస్టర్ మాట్లాడిన తరువాత మీ పార్టీకి అవకాశం ఇస్తాను.

శ్రీ ఎం. నర్సింహులు ః ఇంత మంది సభ్యులున్నా అంతే సమయమా?

మిస్టర్ స్పీకర్ ః టిఆర్ఎస్ పార్టీ సభ్యుల సస్పెన్షన్ జరిగిన సందర్భంగా నిరసన వ్యక్తపరుస్తామన్నారు. సదరు పార్టీలకు ఒక్కక్కొరి చొప్పున ఇచ్చాను. మీ పార్టీకి ఇచ్చినప్పుడు ఆయన ఆ విషయం మాట్లాడకుండా జనరల్‌గా మాట్లాడారు. ఇప్పుడు మాట్లాడండి.

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు (పాలకుర్తి)ః ధన్యవాదాలు సార్. అధ్యక్షా, సభ నడిచే తీరుకుగాను తమరు ఏ విధంగా ఫీల్ అవుతున్నారో మాకు అర్థం కావడం లేదు. తమరు వచ్చినప్పటి నుండి సభ నడిచిందా లేదా అనేది నాకు అర్థం కావడం లేదు. వాస్తవంగా ఆలోచన చేయండి. నేను చేసేది విమర్శ కాదు. ప్రతి పార్టీ నిరసన తెలుపుతోంది. నేను సభ గురించి చెబుతున్నాను.

( అంతరాయం )

మేము మాట్లాడతామంటేనే మీరు మధ్యలో దూరుతున్నారు. ఏమైనా అర్థం ఉందా? జయప్రకాశ్ నారాయణ గారు వారి పార్టీలో ఒక్కరే ఉన్నారు. మా పార్టీలో మేము ఇంత మందిమి ఉన్నాము. వారికి అంత సమయం ఇచ్చారు. మేము మాట్లాడుతూ ఉంటే ఏమిటి ? ఎందుకు ఇక్కడ ? చీఫ్ విప్ గారి పాత్ర ఏమిటి? వారు మధ్యలో ఎందుకు మాట్లాడతారు? కిరణ్‌కుమార్ రెడ్డిగారు కూడా చీఫ్ విప్‌గా పని చేశారు. మేము మా పార్టీ విప్‌గా చేశాము. సభ ఆగిపోతే ప్రతిపక్షం వారితో మాట్లాడి ఎలా సభ నడవాలని నిర్ధేశించే బాధ్యత వారిపై ఉంటుంది. ఇక్కడ చీఫ్‌విప్ గారు సభను ఎలా ఇబ్బంది పెట్టాలనే చూస్తున్నారు, ఇది ఏమిటి? కిరణ్‌కుమార్ రెడ్డిగారు చీఫ్‌విప్‌గా చేశారు. వారైనా వీరికి చెప్పాలి. ఒక పార్టీలో ఒక ఎంఎల్‌ఏకే ఇంత సమయం ఇచ్చారు. మా పార్టీ నాయకులు మాట్లాడుతున్నా మధ్యలో మాట్లాడుతూ ఉంటారు. ఆనం నారాయణరెడ్డి గారు మాట్లాడడానికి లేస్తారు. ఇంకొకరు లేస్తారు. ఏమి మాట్లాడతారో? రెండు సంవత్సరాల నుండి ప్రొసీడింగ్స్ చూడండి. సెక్రటరి గారిని కూర్చోబెట్టుకొని చూడండి. మమ్ములను ఏ విధంగా చేశారో చూడండి. టిఆర్ఎస్ పార్టీ వారు నిరసన తెలుపుతున్నారు. రెండు సంవత్సరాల నుండి అలాగే చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఎందుకు చొరవ తీసుకోవడం లేదు? తెలంగాణా గురించి మీ పార్టీ హామీ ఇచ్చారు. ఢిల్లీలో పార్లమెంట్‌లో బిల్లు పెట్టిస్తే ఏమిటి? చివరకు 1,000 మంది వరకూ విద్యార్థులు చనిపోయారు. ముఖ్యమంత్రిగారు కార్యక్రమాలు చేశారని అంటారు. ఇది చేసి చెప్పండి. తెలంగాణా ఇచ్చి అభినందనలు పొందండి. మా పార్టీ క్లియర్‌గా మా వైఖరిని చెప్పడం

జరిగింది. ప్రధాన మంత్రి గారికి లేఖ కూడా వ్రాసాము. మీరు చెప్పండి, మా పార్టీ తరఫున మా నాయకులు క్లియర్‌గా చెప్పారు.

చంద్రబాబునాయుడుగారు ఎలా లెటర్ వ్రాస్తే తెలంగాణా ఇస్తారో చెప్పండి, వ్రాస్తారు. మా పార్టీ మీద నెట్టివేసే ప్రయత్నం చేసారు. మీరే సోనియా గాంధి గారితో మాట్లాడండి. షిండే గారు చెప్పారు. తెలుగు దేశం పార్టీ స్పష్టంగా లేఖను ఇచ్చిందని చెప్పారు. ఇబ్బంది లేదన్నారు. ఇప్పటికే 1,000 మంది చనిపోయారు. మీరు ఇన్‌డైరెక్ట్‌గా టిఆర్ఎస్ పార్టీ వారిని వాడుకుంటున్నారు. టిఆర్ఎస్ పార్టీ మీరు కుమ్మక్కైనారు. అసెంబ్లీని నడపకుండా రెండు సంవత్సరాలు చేశారు. టిఆర్ఎస్ పార్టీకి తెలంగాణా రావాలని ఉండదు. వారిని మీరు పావులుగా వాడుకుంటున్నారు. తెలంగాణా ప్రజలు తెలంగాణా రావాలని కోరుకుంటున్నారు. వద్దనుకునేవారు టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే. తెలుగు దేశం పార్టీ స్పష్టంగా తమ వైఖరిని చెప్పింది. సోనియాగాంధి గారికి చెప్పండి.

( కాంగ్రెస్ పార్టీ చీఫ్ విప్ నుండి అభ్యంతరాలు )

అసెంబ్లీని నడిపించే బాధ్యత వారి మీద ఉంది. వారికి బుద్ధి చెప్పేటట్లు చెబుదామని చేస్తున్నాను. సభను నడిపించే బాధ్యత వారిదే. మధ్యలో ఇంటరప్ట్ చేయవద్దు.

మిస్టర్ స్పీకర్ ః వారిని పూర్తి చేయనివ్వండి.

మ.1.00

శ్రీ ఇ. దయాకరరావు : మాకు మాట్లాడే హక్కు కూడా లేకుండా చేస్తావా? తోకా, కుక్క ఏమి మాట్లాతున్నావ్. మేము స్పష్టంగా మాట్లాడుతున్నాం. నీకు ఇబ్బందౌతోందా?

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి : మాట్లాడండి.

శ్రీ ఇ. దయాకరరావు : నేమ మాట్లాడుతుంటే మధ్యలో ఎందుకు లేస్తున్నావు? ఈ రోజు టి.ఆర్.ఎస్. పార్టీ వారు సభా సమావేశాలు నడవకుండా, సభలో చర్చలు రాకుండా చేస్తున్నారు. కె.సి.ఆర్. గారు ఫామ్ హౌజ్‌లో పడుకుంటారాండీ. ఢిల్లీలోని పార్లమెంట్ దగ్గర ఆయన ధర్నా చేస్తే మేము రామాండీ. ఆంధ్రా, తెలంగాణా, రాయలసీమ ఆరుగురు ఎం.పి.లము ధర్నా చేస్తాం. ఈ సమస్యలు రాకుండా ఉండేందుకుగాను కె.సి.ఆర్.ను కూడా అక్కడకు వెళ్లి ధర్నా చేయమనండి. తెలంగాణా విషయంలో ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి. నేను కిరణ్‌కుమార్ రెడ్డి గార్కి విజ్ఞప్తి చేసేది ఒక్కటే. 'దయచేసి

తెలుగుదేశం పార్టీపై అభాండాలు వేయకండి'. తెలంగాణా విషయమై స్పష్టమైన వైఖరి తీసుకొందాం. చంద్రబాబునాయుడు గారు ఇంకా స్పష్టంగా లేఖ ఇవ్వాలని అంటే, ఢిల్లీలో సోనియాగాంధీ గారిని తెలంగాణా ఇస్తామని చెప్పమనండి. మేము చంద్రబాబునాయుడు గారితో ఆ విధంగా లేఖ ఇప్పించేందుకు సిద్ధంగా ఉన్నాం. పార్లమెంట్‌లో బిల్ పెడితే తెలుగుదేశం పార్టీ సపోర్ట్ చేయడానికి సిద్ధంగా ఉంది. శాసన సభను నడవకుండా చేసి, టి.ఆర్.ఎస్., కాంగ్రెస్ డ్రామాలు ఆడుతున్నాయి. ఈ రెండు పార్టీలు కుమ్మక్కై ప్రజా సమస్యలు చర్చకు రాకుండా చేస్తున్నాయి. వీటి విషయమై జవాబు చెప్పలేకుండా ఉన్నారు. **• పెట్టుకొని ఏలుతున్నావ్? ఈ విషయంలో జవాబు చెప్పు. రాజశేఖరరెడ్డి గారు చేసిన అవినీతిని ఎందుకు బయటకు తీసుకురావడం లేదు. ఇది మీ చేతకాని తనం కాదా? నేటికీ రైతుల సమస్యలు అనేకం ఉన్నాయి. విత్తనాలు లభించడం లేదు. బయ్యారం గనుల విషయం ఉంది. వీటన్నిటిపైనా చర్చ జరగాలన్నదే మా కోరిక. తెలంగాణా విద్యార్థులు ఆత్మ హత్యలు చేసుకొన్నారు. వీరి విషయమై కూడా చర్చ జరగాలి. తెలంగాణాకు ఏ విధంగా అన్యాయం జరుగుతోందో,తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుపై ఎవరు అడ్డుపడుతున్నారు అన్న విషయాలపై కూడా చర్చ జరగాలి. తెలుగుదేశం పార్టీ, తెలుగుదేశం పార్టీ అని మీరు వారు కుమ్మక్కై అంటున్నారెందుకు? మేము అడ్డు పడుతున్నామా? టి.ఆర్.ఎస్. పార్టీ అడ్డు పడుతోందా? కాంగ్రెస్ పార్టీ అడ్డు పడుతోందా అన్న అంశంపైనా కూడా ఈ సభలో చర్చ జరగాలి. శాసన సభ సమావేశాలు సజావుగా జరగాలన్నదే మా కోరిక. మీ రెండు పార్టీలు కుమ్మక్కై శాసనసభను బంద్ చేశారు. మీరేమి మాట్లాడతారో మాట్లాడండి, తరువాత నేను మాట్లాడతాను.

మిస్టర్ స్పీకర్ : సస్పెన్షన్ సందర్భంగా నిరసన వ్యక్తం చేయడానికై పార్టీల తరపున ప్రతినిధులు మాట్లాడతామని అడిగినందున నేను మాట్లాడడానికి అవకాశం ఇచ్చాను. దయచేసి మీరు వివిధ అంశాలపై మాట్లాడవద్దు.

---

• Expunged as ordered by the Chair

جناب سید احمد پاشاہ قادری (Sri Syed Ahmed Pasha Quadri): اسپیکر صاحب! آندھرا پردیش کے آٹھ کروڑ عوام کے نمائندے اس اسمبلی میں موجود رہتے ہیں اور عوام کی امیدیں ان سے یہ رہتی ہیں کہ یہاں کچھ مسائل کا حل نکلے گا۔ مسلسل مختلف عنوانات سے مختلف علاقوں کے مسائل یہاں پر آتے ہیں، لیکن افسوس کی بات ہے کہ آج اسمبلی کا آغاز ہوکر اتنے دن ہوئے، آج تک کسی قسم کی کوئی کاروائی اسمبلی میں نہیں ہوئی، نہ کوئی debate ہوا، نہ کوئی Question Hour آیا، حتیٰ کہ Zero Hour کے لئے بھی موقع نہیں دیا گیا۔ میرا کہنا یہ ہے کہ مسائل اپنی جگہ ہیں، جمہوری اور دستوری طور پر احتجاج کرنا سب جماعتوں کو آتا ہے، یہ اختیار سب کا ہے، احتجاج کرنا چاہئے، لیکن ایک بڑے نقصان کو اس احتجاج پر حاوی کرنا، یہ غلط بات ہے۔ یہاں ہاؤز میں سب ہیں، سب کے مسائل ہیں، ایجنڈا آتا ہے، لیکن روایتی طور پر اجلاس دو دو، تین تین وقت ملتوی ہوتا ہے، اور اس کے بعد برخواست ہوجاتا ہے۔ یہاں پر ایس سی، ایس ٹی سب پلان پر بھی discussion ایجنڈا میں شامل ہے، مسلمانوں کے تعلق سے ہمارے کئی سوالات ہیں، کئی مسائل ہیں، ان کو ہم یہاں پر پیش کرنا چاہتے ہیں، لیکن آج تک اس کے لئے ہمیں کوئی موقع نہیں ملا۔ ہم چاہتے ہیں کہ کاروائی چلنی چاہئے، چاہے وہ کسی بھی قیمت پر ہو۔ آج جو اقدام کیا گیا، وہ اس سے پہلے بھی کرکے کاروائی چلا سکتے تھے، لیکن دیر آئے، درست آئے، کم از کم کوشش یہ کیجئے کہ ہاؤز کی کاروائی چل سکے، سب کو اپنے مسائل پر بولنے کا موقع مل سکے تاکہ اس ہاؤز کا جو مقصد ہے، وہ مقصد حاصل ہوجائے، یہی ہمارا مطالبہ ہے، شکریہ۔

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి (భూపాలపల్లె): అధ్యక్షా, పెద్దలు దయాకరరావు గారు మాట్లాడుతూ నా పేరు ప్రస్తావించారు. 'చీఫ్ విప్ గారు సభను నడిపించాలి గానీ, సభను నడుపుకోకుండా అడ్డు పడే ప్రయత్నం చేస్తున్నారు' అని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు నాకు ఇచ్చిన బాధ్యతను అనుసరించి సభను సజావుగా నడపించేందుకు పూర్తిగా ప్రతిపక్ష పార్టీల వారితోనూ, మీరు ఏమి చెప్పినా దాని ప్రకారం వారితో సంప్రదించి సభ నడిపించే ప్రయత్నం చేశాను. మీరు మొన్న బిజినెస్ అడ్వైజరీ కమిటీని సమావేశ పరిచారు. కానీ వీరు (తెలుగుదేశం) బి.ఎ.సి. సమావేశానికి రారు. నేడు ఫ్లోర్ లీడర్స్ సమావేశానికి వార్ని పిలిచారు. అయినా వారు (తెలుగుదేశం) రాలేదు. తెలంగాణా ఏర్పాటుకి తెలుగుదేశం పార్టీ చాలా కట్టుబడి ఉన్నట్లు వారు మాట్లాడుతున్నారు. చంద్రబాబునాయుడు గారు రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ఈ సభలో తెలంగాణా అనే పదమే నిషేధిత పదంగా ఉండేది. ఆ రోజు డి.శ్రీనివాస్ గారు ఈ సభలో తెలంగాణాపై చర్చించాలంటే, 'వెనుకబడిన ప్రాంతాలు' అని అనాలే తప్ప 'తెలంగాణా ప్రాంతం' అని చెప్పే హక్కు లేదని అన్నారు. ఈ ప్రభుత్వం తెలంగాణా విషయమ్మై కట్టుబడి ఉంది. సభలో లేని సోనియా గాంధీ గారి పేరుని పదే పదే ప్రస్తావించే హక్కు వారికి ఎవరిచ్చారని అడుగుతున్నాను. సోనియా గాంధీ గారు కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షురాలు. వారి పార్టీకి అధ్యక్షుడిగా చంద్రబాబునాయుడు గారు ఉండవచ్చు. సోనియా గాంధీ గారు చెప్పినట్లు ఉత్తరం వ్రాస్తానని సర్క్యాస్టిక్‌గా మాట్లాడాల్సిన అవసరం లేదు. తెలంగాణా విషయంలో కాంగ్రెస్ పార్టీ ఒక ఆలోచనతో ముందుకు పోతోంది. డిసెంబరు తొమ్మిదవ తేదీన ప్రకటన చేస్తే దాన్ని ఎవరు అడ్డుకొన్నారని అడుగుతున్నాను. ఈ రోజు ప్రాంతాల మధ్య పార్టీలుగా ఉండేటటువంటి అభిప్రాయం ఉన్నా, ఒక డివిజన్

అన్నది పార్టీల్లో వచ్చింది. కాబట్టి, దాని మీద ఏకాభిప్రాయాన్ని తీసుకువచ్చే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేస్తోంది.

అధ్యక్షా, వీరికి రాజ్యాంగంపై గౌరవం లేదు. మీరు సమావేశానికి పిలిచినా వారు రారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కు ప్రకారం వారు మంత్రులుగా ఉన్నారు. వారికి కళంకితులనే ముద్ర వేస్తారు. వారిని కళంకితులని అనే హక్కు వీరికి ఎవరిచ్చారు. వారిపైన అభియోగాలు ఉంటే ఉండవచ్చు. కోర్టుల్లో విచారణ జరుగుతోంది. మంత్రులను ఈ విధంగా టార్గెట్ చేసి మాట్లాడడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. ఏవిధంగా సభను సజావుగా నడుపుకొంటే బాగుంటుందన్న విషయాన్ని, ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశం పార్టీ బి.ఎ.సి. సమావేశానికి హాజరై చెపితే చెప్పండి. సభా సాంప్రదాయలు ఏ విధంగా ఉంటే బాగుంటుందో కూడా మీరు చెప్పండి. ఈ రోజు సభలోఒక విధంగానూ, బయట మరో విధంగానూ మాట్లాడి, రెండు నాల్కల ధోరణి అవలంభించడం సరైన పద్ధతి కాదు. తెలంగాణా ప్రాంతంలో ఉండే సమస్యలను పరిష్కరించడానికి కేంద్రంలోఉన్న ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ తప్పకుండా ఆ సమస్య పరిష్కారానికి మార్గాలు కనుగొంటుంది. ప్రతిపక్షంలో ఉన్న శాసన సభ్యులు రోజుకు ఒక్కొక్కరు చొప్పున జారుకొంటున్నారు. మా జిల్లాకి సంబంధించిన కడియం శ్రీహరి గారు మొన్నటి వరకు తెలుగుదేశం పార్టీలో ఉండి, ఆ పార్టీ నుండి వెళుతూ ఏ రకంగా మాట్లాడారో ఇవన్నీ కూడా నేను మాట్లాడగలను. ఇక్కడ ఒకరిపై ఒకరం మాట్లాడుకోవడం కంటే, సభను ఏ రకంగా నడుపుకొంటే బాగుంటుందన్న విషయమై వారు చెపితే బాగుంటుందని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సభ ద్వారా చర్చిస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

డా. జె. గీత (భారీ పరిశ్రమల శాఖా మంత్రి): అధ్యక్షా, ఇప్పుడు మనం సబ్జక్ట్ ఏమి మాట్లాడుతున్నాం.

(అంతరాయం)

మీ ప్రొటెస్ట్ ఇప్పుడు అక్కర లేదు.

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు తమ తమ స్థానాల్లో లేచి నిలబడి '**• మంత్రులను బర్తరఫ్ చేయాలి' అంటు పలు మార్లు నినాదాలు చేశారు)

• Expunged as ordered by the Chair

డా. జె. గీత : చంద్రబాబునాయుడు గారిపైనే సి.బి.ఐ. అభియోగాలు ఉన్నాయి. కాబట్టి చంద్రబాబునాయుడు గార్ని కూడా వారు ** అంటున్నారని నేను అనుకొంటున్నాను. మమ్మల్ని ** మంత్రులని ఎవరు నిర్ణయించారు? ఏ కోర్టు నిర్ణయం చేసింది? అభియోగాలు, కంప్లైంట్స్ వచ్చినంత మాత్రాన ఎవర్నైనా ** అధికారం ఎవరికీ లేదు. ** ఎవరైనా నిర్ధారణ చేశారా? ప్రధాన ప్రతిపక్షానికి చెందిన సీనియర్ సభ్యులు ఈ విధంగా మాట్లాడడమన్నది హాస్యాస్పదంగా ఉంది. వీరిని చూసి ప్రజలు నవ్విపోతారు. మీడియాలో వచ్చిన అంశాలను పట్టుకొని వీరంతా ** మాట వాడడం కరెక్ట్ కాదు. ఆ పదాన్ని తప్పనిసరిగా మీరు రికార్డ్స్ నుండి తీసివేయాలని తెలియజేస్తున్నాను. వీరిపైన ఎన్నో అభియోగాలు ఉన్నాయి. వీరిపైన ఎన్నో కుంభకోణాలకు సంబంధించిన ఆరోపణలు ఉన్నాయి. 'తెల్గి స్టాంపుల' కుంభకోణంలో వీరి పాత్ర ఉందని ఆరోపణలు వచ్చాయి. చంద్రబాబునాయుడు పైనే అభియోగాలు వచ్చాయి. ఆయన సి.బి.ఐ. కోర్టు నుండి స్టే తెచ్చుకొన్నారు. సుప్రీం కోర్టు నుండి స్టే తెచ్చుకొన్నారు. మేము స్టే తెచ్చుకోలేదు. మేము దీన్ని ఎదుర్కొంటాం. మాకు ఏ భయం లేదు. మేము చేసింది తప్పు కాదు. అందరిలానే మేము కూడా క్యాబినెట్ నిర్ణయానికి కట్టుబడి ఉన్నాం. కాబట్టి, అటువంటి మాటలను వారు మరోసారి అనకుండా మీరు వారిని శాసించాలి. ఆ పదాలను రికార్డ్స్ నుండి తొలగించాలి.

(అంతరాయం)

ఆ విధంగా అనడానికి వీరికి ఎవరు అధికారం ఇచ్చారు? వీరికి మాట్లాడే హక్కు లేదు. **• అనే పదాన్ని ఉపయోగించే హక్కు వీరికి లేదు. You must suspend them Sir. ఆ పదాలను రికార్డ్స్ నుండి తొలగించాలని కోరుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు తమ తమ స్థానాల్లో లేచి నిలబడి ** బర్తరఫ్ చేయాలి' అంటు పలు మార్లు నినాదాలు చేశారు)

(అంతరాయం)

**మ.1.10**

Sri P. Ashok Gajapathi Raju: Sir, we have unanimously decided to boycott the ** giving replies or participating in the proceedings of the House. It is the rightful responsibility of the State Government to protect the state but not to

---

• Expunged as ordered by the Chair

loot the state. In protest against the ** participating in the proceedings, we are staging a walk out.

( తెలుగు దేశం పార్టీ సభ్యులు సభ నుండి బయటికి వెళ్లిపోయారు)

Dr.J.Geetha : Sir, it is really sad to see the irresponsible behavior of the members of the main Opposition Party calling us **. Sir, I would like to ask them as to which court has said that we are ** or which court has given judgments that we have misused the power and violated the rules and procedures. Unnecessarily, the ministers and the officials are being called as tainted. In a democratic country such as ours, they are not supposed to misuse their freedom and liberty. I would like to question them that what about their own Leader who obtained stay orders from the CBI court. There are several allegations, scams and scandals against their own leader. వాళ్ల అధినాయకుడైన చంద్ర బాబు నాయుడి గారి మీద ఎన్ని అభియోగాలు లేవు సర్? సిబిఐ కోర్టులో కూడా ఆయన పైన కేసులున్నాయంటే ఆ లెక్కన ఆయన కూడా ** కదా? ** చంద్ర బాబు నాయుడు గారి ఆధ్వర్యంలో వీళ్లు ఎలా పని చేస్తున్నారు సర్? తెల్గీ స్టాంప్స్ స్కామ్ లేదా? ఏలేరు స్కామ్ లేదా ఎక్సయిజ్ స్కామ్స్ లేవా? ఐఎమ్‌జి భారత్ స్కామ్ లేదా? ఇలా లెక్కపెడుతూ పోతూ వుంటే ఎన్నో కేసులు వున్నాయి. అలాంటి కేసులు ఆయనపై వుండగా ఇంకొకరిపై వేలెత్తి చూపించే హక్కు, అధికారం వాళ్లకు లేదు. నో మోరల్ రైట్స్. వుయ్ ఆర్ ఆల్సో ఎలెక్టెడ్ రెప్రజెంటేటివ్స్. మేమెక్కడ నుంచి వచ్చాము? వాళ్ల లాగానే పబ్లిక్ నుంచి ఎలెక్ట్ అయి వచ్చిన వాళ్లమే. మా పబ్లిక్ మాతో సంతోషంగా వుంది. పబ్లిక్ లో మా గురించి ఎవరూ తప్పు పట్టి మాట్లాడడం లేదు. మీడియా సృష్టిగా టెయింటెడ్ అనే వర్డ్ వచ్చిన తరువాత where is tainted. వాళ్లను పిలిచారు. పిలిచినంత మాత్రాన రుజువైందా? రుజువు కాకున్నా ఇలాంటి అభియోగాలు మోపడమంటే నిజంగా వాళ్లందరిపై పరువు నష్టం దావా వేయాల్సిన అవసరముంటుంది. It has to be a defamation case against them because they have no right to speak that is untrue. We, either the ministers or the officials did not approach any Court and obtain the stay orders. సత్యదూరమైన విషయాలను ఈ అసెంబ్లీలో చెప్పడం, ప్రజలను మభ్య పెట్టి తప్పు దోవ పట్టించడం, మాపై అనవసరంగా అభాండాలు వేయడం నేనొప్పుకోను. ఆయన స్టే ఎందుకు తెచ్చుకున్నారు? సిబిఐ అభియోగాలు ఎన్నో వుండగా చంద్ర బాబు నాయుడు గారు స్టే తెచ్చుకున్నారు. ఈ మంత్రులు కాని, అఫిషియల్స్ గాని స్టే తెచ్చుకోలేదే? మేం నిరూపించుకుంటామని చెప్పి ధైర్యంగా ముందుకెళుతున్నాము. అలాంటి ధైర్యం లేని వ్యక్తి, అలాంటి ధైర్యం లేని పార్టీ వాళ్లది. స్టే తెచ్చుకున్న వాళ్లకు ఒక మాట కూడా అనే అధికారం కాని, మోరల్ రైట్ కాని లేదని నేను చెబుతున్నాను. కాబట్టి మీరు ఇలాంటివి ఎలౌ చేయకండి. తప్పనిసరిగా మాలో ఎవరూ

**• కారన్నది నిరూపించబడుతుంది. కోర్ట్ టేక్స్ టైమ్. బట్ నిరూపణ మాత్రం తప్పనిసరిగా జరుగుతుంది. అసలు కొంత మందికి సిబిఐ నుంచి పిలుపు కూడా రాలేదు. వచ్చిన వారు కూడా తప్పు చేశారని కాదు. అన్నీ కేబినెట్ డెసిషన్స్ ప్రకారమే వెళ్లిన వాళ్లం. వాళ్లు కూడా గవర్నమెంటులో వుండిన వాళ్లే. వాళ్లు కూడా గవర్నమెంటులో వున్న సమయంలో వాళ్ల ముఖ్యమంత్రి గారితో పాటు మినిస్టర్లుగా సంతకాలు చేసినవాళ్లే. ఆ విధంగా సంతకాలు చేసినంత మాత్రాన Nobody becomes **. We are following the business rules in every letter and spirit. The sanctity of business rules and procedures are being honoured and are followed. Ultimately, the State Cabinet is taking all the policy decisions. వాళ్ల టైమ్‌లో మెయింటెయిన్ అయినవే మా టైమ్‌లో కూడా మెయిన్‌టెయిన్ అయ్యాయి. జీవోలన్నీ తెచ్చి చూడండి సర్. అప్పుడున్న జీవోలూ, ఇప్పుడున్న జీవోలూ ఒక్కటే. ఎక్క.డా పొరపాటు లేకున్నా జస్ట్ ఏదో రాయి వేయాలనో, బురద చల్లాలనో ఆ విధంగా వీళ్లు ప్రవర్తించడం పబ్లిక్ చూస్తున్నారు. ముందు వీళ్ల పార్టీని చక్కదిద్దుకోమనండి సార్. పెద్ద పెద్ద నాయకులందరూ పార్టీ వదిలి వెళుతున్నారు. దాడి వీరభద్ర రావు గారు వెళ్లి పోయారు. కడియం శ్రీహరి గారు కూడా వెళ్లి పోయారు. నాని లాంటి వాళ్లు వెళ్లిపోయారు. ఇక్కడ కూర్చునేటటువంటి, వాళ్లకు ఎంతో సపోర్ట్‌గా వుండేటటువంటి తెలంగాణాకు చెందిన నాగం జనార్ధన రెడ్డి లాంటి సభ్యులు ఎంత మంది వెళ్లిపోలేదు సర్. ఎంతో మంది అలాంటి వాళ్లు వెళ్లిపోతుంటే ముందు వాళ్ల ఇంటిని చక్కదిద్దుకోమని నేను చెబుతున్నాను. అలా కాకుండా మా మీద బురద చల్లడానికి ప్రయత్నిస్తే వాళ్లే బురదలో వున్న వ్యక్తులు, సిబిఐ నుంచి స్టే తెచ్చుకున్న వ్యక్తులు అని మరొకసారి సభా ముఖంగా తెలియపరుస్తూ వాళ్లు చెప్పినదంతా తప్పనిసరిగా రికార్డుల నుంచి తొలగించాలని కోరుతూ ముగిస్తున్నాను.

MR. SPEAKER: I will examine them.

( ఆ దశలో వైఎస్ఆర్‌సీపి సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి తదితరులు తమకు అవకాశమివ్వవలసిందిగా తమ స్థానాల వద్ద నిలబడి అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డిః అధ్యక్షా, ఈ రోజు సభను సజావుగా నడిపించుకోవడానికి తమరు ఫ్లోర్ లీడర్స్ అందరినీ పిలిపించి మాట్లాడడానికి చేసిన ఒక ప్రయత్నం ఫలించింది. అంతకు ముందు జరిగిన బిఎసి సమావేశం, ఆ తరువాత జరిగిన ఫ్లోర్ లీడర్స్ సమావేశాలలో ఈ సభ సజావుగా జరగడానికి అనేకరకాలుగా తమరు ప్రయత్నాలు చేయడం జరిగింది. అయితే ఇవ్వాళ ఒక ప్రధాన మైన అంశం రాష్ట్రంలో వుంది. అనేక ప్రధానమైన పార్టీలు ఆ ప్రత్యేక విషయంపైన చర్చించి తీర్మానం చేయాలని కోరడంతో ఈ సభకు అవకాశం లేనటువంటి, ఈ సభలో చర్చించినా ఫలితం రానటువంటి విషయాన్ని తీసుకొని సభలో చర్చించడడం సరియైనది కాదు. అది కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో వుంది

• Expunged as ordered by the Chair

కాబట్టి దయచేసి మీరు కూడా సహకరించమని మొన్నటి బిఎసిలో ముఖ్యమంత్రి గారు మీ ద్వారా తెలియజేయడం జరిగింది. సభలో కూడా అనేక మార్లు చెప్పడం జరిగింది. ఇవ్వాళ కూడా అదే రకమైన అభిప్రాయం వెలిబుచ్చినప్పుడు నేను సభ్యులను సస్పెండ్ చేసే తీర్మానం ప్రవేశపెట్టినప్పుడే ఇది చాలా బాధాకరమని కూడా చెప్పాను. బాధాకరమైనా తప్పనిసరి పరిస్థితుల్లో ఆ తీర్మానం పెట్టి కొంతమంది సభ్యులను సభ నుంచి సెస్పెండ్ చేయాల్సిందిగా నేను ప్రభుత్వపరంగా కోరడ ం జరిగింది. అది నిజంగా బాధాకరం. మాకు ఏమీ ఆనందకరం కాదు. ఇవ్వాళ ఈ రాష్ట్రానికి సంబంధించి, రాష్ట్ర ప్రజానీకానికి సంబంధించి అనేక రకాలైన సమస్యలు పరిష్కారం కోసం మనం ఈ సభలోచర్చించాల్సిన అవసరముంది. గడచిన ఐదు రోజులుగా ఈ సమస్యల మీద మాట్లాడదాము, సమస్యలను ఒక సామరస్యపూర్వకమైన వాతావరణంలో పరిష్కరించుకుందాము, వాటిపై ప్రజలకు సమాధానం చెబుదాము, ప్రజలకు జవాబుదారీగా వుందాము అనే ప్రయత్నం అన్ని పార్టీల తరపున చేయడం జరిగింది. కాని అది వీలుపడని పరిస్థితి ఏర్పడింది. మొన్న శుక్రవారం కూడా మనం సభ జరుపుకుందామని మాట్లాడుకున్నాము. కాని వీలు పడలేదు. ఇవ్వాళ మళ్లీ సభ ప్రారంభం నుండి కూడా సభను అడ్డుకునే ప్రయత్నం జరిగింది. మళ్లీ మేం ప్రభుత్వ పరంగా మీ ద్వారా గౌరవ సభ్యులందర్నీ కోరాము.

మ.1.20

మీరు కూడా ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెట్టారు. ఆ సమావేశానికి ప్రధాన ప్రతిపక్ష పార్టీ రాలేదు. తరువాత మీతో మాట్లాడతామని వారు చెప్పడం జరిగింది. ఆ సందర్భం వేరు. మిగిలిన పార్టీల నాయకులు వచ్చారు, అందరం మాట్లాడుకున్నాము. ప్రభుత్వం యొక్క ఆలోచన చెప్పాము. కాని తామనుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉంటామని, తాము సహకరించలేమని వారు చెప్పిన మీదట వారిని ఈ సభ నుండి బయటకు పంపడానికి తీర్మానం ప్రవేశ పెట్టాము. ఈ రోజు రెండు, మూడు పార్టీలకు సంబంధించిన సభ్యులు సభకు అడ్డుతగిలారని, వారిని సస్పెండ్ చేయడం, బయటకు వెళ్లమని కోరడం జరిగింది. వారు కూడా సహకరించి బయటకు వెళ్లడం జరిగింది. సిపిఐ ఫ్లోర్ లీడర్ ప్రొటెస్ట్ చేస్తామని మాట్లాడుతూ అనవసరంగా ముఖ్యమంత్రిగారి గురించి కామెంట్ చేయడం జరిగింది. అది చాలా బాధాకరము. మేము లేచి సమాధానం చెప్పడానికి ప్రయత్నం చేస్తే, ప్రభుత్వంలో ఉన్న మంత్రులు సహకరించడం లేదని, మమ్ములను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారనే నింద మోపడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఒక పార్టీకి నాయకుడిగా ఉన్న వ్యక్తి ఏ సందర్భం లేకుండా ముఖ్యమంత్రిగారి గురించి కామెంట్ చేయడమనేది గౌరవప్రదమా? దానిని రికార్డుల నుండి తొలగించడమే కాకుండా మరల అటువంటివి జరగకుండా సరైన సూచనలు ఇచ్చి సభను నడిపించాలని కోరుతున్నాను.

ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు మొదటిసారి జరిగిన బిఎసికి వచ్చారు. ఆ సమయంలో ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ సభ చాలా తక్కువ రోజులు పెట్టారని, సభలో మాట్లాడవలసిన సమస్యలు చాలా ఉన్నాయని, సభను మరొక 15 నుండి 20 రోజులు పొడిగించమని అన్నారు. మా పార్టీ నుండి కూడా ఏఏ సమస్యలు చర్చించాలనే లిస్టు మేము కూడా ఇచ్చాము. వాటన్నిటికి దృష్టిలో పెట్టుకొని సమయం కేటాయించమని మేము కోరాము. ఏ సమస్య సభ ముందుకు వచ్చినా ప్రభుత్వపరంగా మేము సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని ఆ రోజు మేము హామీ ఇచ్చాము. సభలో కూడా మీ అనుమతితో హామీ ఇవ్వడం జరిగింది. సభ గడచిన ఆరు రోజులుగా జరగకపోవడానికి కారణం ఎవరు? ప్రతిరోజూ లెజిస్లేటివ్ మినిస్టర్‌గారు, ముఖ్యమంత్రిగారు కూడా చర్చకు సిద్ధంగా ఉన్నామని చెప్పడం జరిగింది.

ప్రతిరోజూ పది ప్రశ్నలు వస్తున్నాయి. కాని ప్రజా సమస్యలకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని పరిస్థితి ఏర్పడుతోంది. ప్రతి రోజూ వాయిదాలు వేయడం వల్ల ప్రశ్నోత్తరాలు జరగడం లేదు. దానికి కారణం ఎవరు? ప్రభుత్వమా? ప్రతి రోజూ ప్రభుత్వంలో ఉన్న మంత్రులు సమాధానం చెప్పడానికి ప్రిపేర్ అయి వస్తుంటే, సమాధానాలు మాకు అక్కరలేదని, మేము చెప్పిందే జరగాలని, మేము చెప్పిన విధంగా సభ జరగాలని ప్రధాన ప్రతిపక్షం, మరికొన్ని ప్రతిపక్ష పార్టీల వారు కలిసి సభను సజావుగా జరగనివ్వడం లేదు. ఈ రోజు నుండైనా సభ జరగాలి.

(ఈ దశలో ప్రధాన ప్రతిపక్షం నుండి అంతరాయం)

బిఎసిలో నిర్ణయించిన విధంగా సభను జరుపుకోలేక పోయామనే బాధను వ్యక్తం చేస్తున్నాము. అందరం పెద్ద మనుష్యులమే, అందరం నీతులు చెబుతామంటే ఎలా? సభ జరగకుండా ఎవరు అడ్డుకుంటున్నారనే విషయం రికార్డు కావాలి. దాని గురించి రాష్ట్ర ప్రజానీకం అంతా గమనిస్తోంది. ప్రధాన ప్రతిపక్షం సభ జరుగుతున్న తీరు గురించి ఒక ఉత్తరం ఇచ్చామని అన్నారు. అది ఎటువంటి విధానం? ఈ రోజు మిమ్ములను నాదెండ్ల మనోహర్‌గా గుర్తించడం లేదు. ఈ శాసనసభకు ఒక అధ్యక్షుడిగా, మీరున్న స్థానాన్ని గౌరవించకపోతే, ప్రధాన ప్రతిపక్షానికి మాట్లాడే నైతిక హక్కు లేదు. రాజకీయ పార్టీలు శాసనసభలో ఉన్న అధికార పార్టీని విమర్శిస్తే సమాధానం చెప్పుకునే హక్కు మాకు ఉంది. మీరు మమ్ములను అనుమతించాలి. ఒక రాజకీయ పార్టీగా ప్రభుత్వం మీద నిందలు వేస్తే సమాధానం చెప్పుకునే అవకాశం మాకుంది. కాని ఆ స్థానంలో ఉన్న మీరు సమాధానం చెప్పుకోలేరు. మిమ్ములను, మీ స్థానాన్ని బ్లాక్‌మెయిల్ చేసే విధంగా ప్రధాన ప్రతిపక్షం మాట్లాడితే ఎలా? ఎంతవరకు సబబు? మనందరం సభాపతి స్థానాన్ని గౌరవంగా చూడవలసిన అవసరం ఉంది. మిమ్ములను

ఒక్కరిని ఉద్దేశించి అనడం కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆనాడు స్పీకర్‌గా ఉన్న **• సభాపతి స్థానంలో ఆయనను చొక్కా పట్టుకొని లాగిన సంస్కారం వారికి ఉంది.

(ఈ దశలో టిడిపి సభ్యులు తమ తమ స్థానాల నుండి లేచి నిలబడి తమ నిరసనను వ్యక్తం చేయసాగారు.)

వీళ్లు మరల సభాపతికి లెటర్ వ్రాశామని చెప్పడం ఎంతవరకు గౌరవం? సభాపతి స్థానాన్ని గౌరవించలేని వ్యక్తులు వీరు. వారు సభలో మాట్లాడేది ఒకటి, బిఎసిలో మాట్లాడేది ఇంకొకటి, బయట పత్రికలలో చెప్పేది మరొకటి. వీరికి ప్రధాన ప్రతిపక్షంగా ఉండే నైతిక హక్కు, అర్హత లేదు.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్‌గారూ కూర్చోండి. ఈ రోజు బిజినెస్ జరుపుకుందాము. దయచేసి కూర్చోండి.

మ.1.30

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వెళ్లారు)

MR. SPEAKER: Please leave it at that. దీనికి మళ్లీ సమాధానం ఏమిటి? ఎట్లా అండి? దీనికే సమయాన్ని ఉపయోగించుకుందామా?

(INTERRUPTIONS)

Let us leave it at that.

(INTERRUPTIONS)

ఈ సమస్య గురించి అందరం ఇక్కడితో వదిలేసి let us go into the business of the House.

(ఈ సందర్భంగా పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు తమకు అవకాశం ఇవ్వాలని కోరుతూ సభకు అంతరాయం కలిగించారు)

Let him conclude, I will give you an opportunity.

(INTERRUPTIONS)

• Expunged as ordered by the Chair

Please leave it at that.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి : అధ్యక్షా, నేను ఈ విషయాన్ని ప్రస్తావించాలని అనుకోలేదు. మూడు రోజుల క్రితం వాళ్లు, స్పీకర్ గారికి ఒక లెటర్ అడ్రెస్ చేసినట్లుగా పత్రికలకిచ్చారు. పత్రికల్లో కూడా అది వచ్చింది. నేను దాని గురించి ప్రస్తావించదలచుకోలేదు. చాలా బాధ కలిగి నేను మాట్లాడడం జరిగింది. దీనిని వాళ్లే ప్రస్తావించారు. సభ సజావుగా జరగడం లేదని మేము ఉత్తర్వు ఇచ్చామని చెప్పిన తరువాత కూడా నేను దాని గురించి మాట్లాడకపోతే మేము తప్పు చేసిన వారమవుతాము. అందరం కలసి సభాపతి స్థానాన్ని గౌరవిద్దాం. మనం సభాపతి స్థానాన్ని అగౌరపవరిస్తే, మనల్ని మనమే అగౌరవపరచుకున్న వాళ్లమవుతాము. కాబట్టి ఆ స్థానానికి గౌరవం ఇవ్వాలి. ఇది, వ్యక్తిగతంగా నాదెండ్ల మనోహర్ గారికిచ్చే గౌరవం కాదు. మీరు ఆ స్థానంలో ఉన్నంతవరకూ సభాపతిగా మేము మిమ్మల్ని గౌరవించాలి. ఆ స్థానానికి, మీకు ఇవ్వవలసిన గౌరవం ఇవ్వలేదని నేను నా బాధను వ్యక్తం చేశాను. మరొక విషయం, ఇప్పుడు వాళ్లు మాట్లాడారు. ఇవ్వాళ ఎందుకు ఈ విషయం వచ్చింది? తెలంగాణా విషయం గురించి మాట్లాడారు. దాని గురించి అసంతృప్తి ఉన్న వాళ్లు చెప్పారు. మాట్లాడానికి లేదు, అడ్డుకుంటామన్న వాళ్లని సభ నుండి తొలగించారు. అవన్నీ జరిగాయి. సోనియా గాంధీ గారు అడిగితే మీరు లెటర్ ఇస్తారా? ఇదెక్కడి న్యాయం? మీరు లెటర్ ఇవ్వడానికి, సోనియా గాంధీ గారికి ఏమిటి సంబంధం? మీరేమి చదువురాని వాళ్లు కాదు కదా! ఈ రాష్ట్రంలో మీ అంత తెలివైన వాళ్లు లేరని మీరే చెప్పుకుంటున్నారు. ఈ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా కాచి వడపోశామంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎకనామికల్ స్టేటస్‌కి మేమే కారణం అంటున్నారు. మేము మేధావులమని, అంతర్జాతీయ పత్రికలు మమ్మల్ని పొగిడాయని అంటున్నారు. అలాంటప్పుడు మీకు ఈ సమస్య పరిష్కారానికి ఏ విధమైన ఉత్తర్వులు ఇవ్వాలనేది మేము చెప్పాలా? మా పార్టీ చెప్పాలా? మీకు చేత కాదా? మీరు ఒక ప్రాంత ప్రజలను మభ్యపెట్టడానికి, ఒక ప్రాంత ప్రజలను మోసం చేయడానికి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఏ రకమైన జవాబు ఇవ్వాలో ఇవ్వండి. రాజ్యాంగబద్ధంగా, ఏ విధంగా అవకాశం ఉంటే ఆ విధంగా కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. మా పార్టీని సలహాలు ఎందుకు అడగుతారు? మేము ఏమి చెప్పాలో, మా నాయకులు ఏ రకంగా సమాధానం ఇవ్వాలో, ఏ రకమైన తీర్మానం ఎప్పుడు ఈ సభలో పెట్టాలో అప్పుడు పెట్టడానికి మేము వెనకడుగు వేసేది లేదు. ఈ సభను సజావుగా జరపడానికి అందరినీ సహకరించమని కోరుతున్నాను. అయిదు రోజుల సమయం వృథా అయ్యింది. అనేక సమస్యల గురించి మాట్లాడలేకపోయాము. ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ గురించి చర్చించాలి. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. రైతులకు విత్తనాలు, ఎరువుల గురించి, ఇంకా అనేక విషయాల గురించి సభలో ప్రస్తావించాలి. పెరుగుతున్న ధరల గురించి, నిత్యావసర వస్తువుల గురించి సభలో మాట్లాడవలసిన అవసరం ఉంది. సభను సజావుగా నడపడానికి సహకరించమని దయచేసి గౌరవసభ్యులను నేను కోరుతున్నాను. మీకు సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. డిమాండ్స్‌పై చర్చకు అనుమతించాలని తమరిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(ఈ సందర్భంలో టిడిపి సభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లారు)

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు (ఖమ్మం) : అధ్యక్షా, గత నాలుగు సంవత్సరాలుగా సభ నడచినటువంటి తీరుకి అన్ని రాజకీయ పక్షాల వారు సిగ్గుతో తలవంచుకోవడమే కాకుండా, ఈ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పి, ఇప్పటి నుండైనా సభను సక్రమంగా నడపాలని కోరుతున్నాను. మిమ్మల్ని ప్రధాన ప్రతిపక్షం ఎప్పుడూ అగౌరవపరచదు. మేము కూడా ముప్ఫై సంవత్సరాలుగా ...........

( అంతరాయం)

(తెలుగుదేశం పార్టీ సభ్యులను ఉద్దేశించి) మీరెవరూ మాట్లాడకండి. వాళ్లను అరుచుకోనివ్వండి. గతంలో ఉన్న పెద్దలు ఇప్పుడు కూడా సభలో ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు స్పీకర్‌గా కూడా చేశారు. అంశాలు ఏవైనప్పటికీ మేము కూడా సిగ్గుతో తలవంచుకునే పరిస్థితి వచ్చిందని అనేక సందర్భాలలో వాపోయాము. గౌరవ మంత్రి గారు మాట్లాడుతూ సోనియా గాంధీ గారు అడిగితే మీరు లెటర్ ఇస్తారా అని అన్నారు. యుపిఏ ఛైర్‌పర్సన్‌గా సోనియాగాంధీ గారు కేంద్రప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ముఖ్యమంత్రి గారిని అడిగినా, మంత్రులను అడిగినా, పార్లమెంట్ సభ్యులని అడిగినా, ఎవరిని అడిగినా ఈ నిర్ణయం సోనియా గాంధి గారే చెయ్యాలి, అప్పటి దాకా మీరు ఓపిక పట్టండి అంటున్నారు. పాలకపక్షం పిలిచినప్పుడు గాని, అఖిలపక్ష సమావేశంలో కాని మా నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పాము. 2008 లో మేము ఏదైతే చెప్పామో దానికి కట్టుబడి ఉన్నామని చిదంబరం గారి దగ్గర చెప్పాము, ప్రతి ఒక్కరి దగ్గరా మేము re-iterate చేశాము. ఈ నిర్ణయం తీసుకోవలసింది ఎవరు? ఈ దేశంలో, ఈ అంశాన్ని పరిష్కరించవలసిన బాధ్యత గౌరవ యుపిఏ ఛైర్‌పర్సన్ అయిన సోనియా గాంధీ గారి మీద ఉందని మీరే చెబుతున్నారు. ఆమె గారు నిర్వహించిన అన్ని సమావేశాలలో, అఖిలపక్ష సమావేశంలో, షిండే గారు, చిదంబరం గారు, ఎల్లయ్య గారు, పుల్లయ్య గారు, ఎవరు అడిగితే వాళ్లకు స్పష్టంగా చెప్పాము. తెలుగుదేశం పార్టీ స్పష్టంగా చెప్పిందని వాళ్లు చెప్పినప్పటికీ ఆ విషయం మీ దృష్టికి రాకపోతే మేము ఏం చెయ్యాలి? మొన్న ఆర్థిక మంత్రి గారు ఒక మాటన్నారు. తెలంగాణా విషయంలో, సభ నడపడంలో మమ్మల్ని బద్నాం చెయ్యాలని అనుకుంటే అది మీకే చుట్టుకుంటుంది గాని మాకు ఏమీ కాదు. గతంలో కిరణ్‌కుమార్ రెడ్డి గారు స్పీకర్‌గా ఉన్నప్పుడు లేదంటే ఇంకొకరు స్పీకర్‌గా ఉ న్నప్పుడు సభ అడ్జర్న్ అవగానే , ఐదు, పది నిమిషాల్లో ఫ్లోర్ లీడర్స్‌ని పిలిచి, దీనికి పరిష్కారం ఏమిటని కనుక్కొని సభను నడిపిన సందర్భాలు కోకొల్లలున్నాయి. ఇప్పుడు ఏమి జరుగుతోంది? మేము కూడా బాధతోనే చెబుతున్నాము. స్పీకర్ గారిని, ఛైర్‌ని అగౌరవపరిచే ఉద్దేశ్యం మాకు లేదు. ఈ సభను గౌరవించవలసిన బాధ్యత, సభా గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత మీకుంది. అది కూడా మరచిపోయి, పాలకపక్షాన్ని రక్షించడానికో, ప్రభుత్వాన్ని రక్షించడానికో సభను పదేపదే వాయిదాలు వేసుకుంటూ నాలుగు

సంవత్సరాలు గడిపే అవకాశం ఉందా? ఎన్నిసార్లు అధ్యక్షా? నిన్న ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ........

(మైక్ కట్‌చేయబడింది)

MR. SPEAKER: This is not appropriate. You are a senior Member. This is not proper.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : ఒక్క నిమిషం అధ్యక్షా .

(INTERRUPTIONS)

MR. SPEAKER: Please sit down.

శ్రీ తమ్మల నాగేశ్వరరావు : మేము బ్లాక్‌మెయిల్ చేస్తున్నామని మంత్రి గారు అంటున్నారు. సభ నడపాలని అంటే బ్లాక్‌మెయిలా? నాలుగు సంవత్సరాలు సభను పెడదోవ పట్టిస్తూ ఒక్క అంశాన్ని పరిష్కరించకుండా, పరిష్కరించాల్సిన సమయంలో పరిష్కరించకుండా ** • అంటున్నారు .

మ.1.40

ఇందులో** అనే మాట ఈ సభలో వాడడం ఎంత అప్రతిష్ట. దానిని గురించి పదే పదే మాట్లాడి, దాని మీద మీరు రూలింగ్ ఇవ్వాలని, మంత్రిగారితో మీరు చెప్పిన తర్వాతనే మేం సభకు వచ్చాం. కానీ ఇప్పటివరకు ఏమి జరిగింది? సభలో మనలను మనమే అగౌరవపరచుకొని, ప్రభుత్వం అధ్యక్షస్థానాన్ని అడ్డు పెట్టుకొని లబ్ధి పొందాలంటే సాధ్యం కాదని పాలకపక్షానికి తెలియజేస్తున్నాను. దయచేసి ప్రతిపక్ష పార్టీలను బ్లాక్‌మెయిల్ చేసి, తప్పులకు ప్రతిపక్ష పార్టీలను బాధ్యులను చేయాలంటే మేం భయపడే ప్రశ్నే లేదు.** మంత్రులను తొలగించిన సంఘటనలు భారతదేశ చరిత్రలో చాలా ఉన్నాయి. కానీ మీరేమి చేస్తున్నారు? ఈ సభలో రాష్ట్రాన్ని దోచుకున్న వారి గురించి మాట్లాడరు, దోచుకున్నందుకు మీరు సమాధానం ఇవ్వరు. దోచుకున్నవారి మీద చర్యలుండవు. వాటినన్నింటిని పక్కనపెట్టి సభను వాయిదా వేసుకుంటూ సభను పక్కదారి పట్టించడం కోసం మమ్మల్ని బదనాం చేయడానికి పాలకపక్షం చేస్తున్నటువంటి వైఖరిని ఖండిస్తున్నాను. కాబట్టి దయచేసి ఆ మంత్రులను సభ నుంచి బయటికి పంపించకుండా ప్రభుత్వ కార్యక్రమాల్లో వారు పాల్గొంటే మాత్రం మేం పార్టిసిపేట్ చేయమని తెలియజేస్తున్నాను.

---

• Expunged as ordered by the Chair

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, ఒకందుకు నాకు సంతోషం. నాకు ధీటుగా మాట్లాడేవారు ఒక్క తుమ్మల నాగేశ్వరరావు గారని ఆ పార్టీ ఇప్పటికైనా గుర్తించింది. వారిని తప్ప ఇంకెవరినీ ఆ పార్టీ ఎంచుకోలేదు. ఆ విషయం ఆ పార్టీ నాయకులకు కూడా తెలుసు. నాకు సమాంతరంగా మాట్లాడగలిగిన వ్యక్తి ఆ పార్టీలో ఉన్నారంటే ఒక్క తుమ్మల నాగేశ్వరరావు గారు గనుక వారిని ఎంపికచేసి మరీ మాట్లాడించారు. అందుకు చాలా సంతోషం. వారు మాట్లాడుతూ నేనేదో ప్రధాన ప్రతిపక్ష పార్టీని బ్లాక్‌మెయిల్ చేయబోతున్నానని పదే పదే చెప్పారు. వారు ఇపుడు మాట్లాడుతూ ఏమన్నారు? వారు మాట్లాడిన మాటలను ఒకసారి రికార్డు చూడండి. ఆ టేపు వినిపించండి. సభాపతిగా ఉన్న మీరు సభను గౌరవప్రదంగా నడిపించేందుకు చర్యలు తీసుకోవాలి. మీరు పాలకపక్షాన్ని రక్షించడానికి ప్రయత్నం చేస్తున్నారనే మాట వారు వాడితే దానిని ఏమనాలి? ఇలా మాట్లాడడం బ్లాక్‌మెయిల్ కాదా? కాదని అంటారా? ఇవాళ ఇది మీ సమస్య కాదు. ఆ స్థానానికి ఉన్న పరిస్థితి. సభాపతి స్థానాన్ని గురించి మాట్లాడవలసిన పరిస్థితి.

MR. SPEAKER: Minister Garu, please make an appeal.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, అందుకనే నేను పదే పదే కోరాను. శాసనసభాపతి స్థానాన్ని దిగజార్చవద్దు. పొరపాటున కూడా మీరు ఆ స్థానాన్ని కించపరచే విధంగా ప్రయత్నం చేయవద్దు, ఆలోచన చేయవద్దని అప్పీల్ చేస్తే దానిని వదలివేసి మరలా అదే ప్రకారం చేయడం ఎంతవరకు గౌరవప్రదం? మీరు అధ్యక్ష స్థానం చేపట్టినప్పటి నుంచి ఇదే జరుగుతుందనే భావం వారు వ్యక్తంచేస్తే సభకు, సభాధ్యక్ష స్థానానికి ఎంతవరకు గౌరవప్రదంగా ఉంటుంది? బయట చూస్తున్న ప్రజలు ఏ విధంగా అధ్యక్ష స్థానం గురించి ఆలోచిస్తారో ఒకసారి ఆలోచించండి. సభలోని ప్రతి సభ్యుడిని, అన్ని రాజకీయ పార్టీలను కోరేదేమంటే ఎన్నో రకాల విమర్శలు, ప్రతివిమర్శలు ఉన్నా మన మధ్యే చేసుకుందాం, అందుకు ఎవ్వరమూ వెనక్కు పోయేది లేదు. మీరు చేసే ప్రతి విమర్శనూ ఎదుర్కొనే శక్తిసామర్థ్యాలు కాంగ్రెస్ శాసనసభాపక్షానికి, పార్టీకి ఉన్నాయి. ఇవాళ దాని గురించి మాట్లాడకుండా శాసన సభాపతి స్థానాన్ని కించపరచడం సరైనది కాదు. ఆ విధానం ఎంతమాత్రం గౌరవప్రదం కాదని తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Let us move into demands.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, అన్నీ చెబుతున్నాను, చెప్పకుండా ఎలా ఉండగలను? మిత్రులు తుమ్మల నాగేశ్వరరావు గారు అనర్గళంగా మాట్లాడారు. శాసనసభా వ్యహారాల సంఘ సమావేశం గురించి చెప్పారు. శాసనసభా వ్యహారాల సంఘ సమావేశంలో 20 రోజులపాటు సమావేశాలు జరపాలని కోరారు. సోమవారం రెండో శాసనసభా వ్యహారాల సంఘ సమావేశం పెట్టుకుందాం, 5 రోజులు సభను సజావుగా నడిపించుకొని తిరిగి సమావేశమై నిర్ణయిద్దామని ముఖ్యమంత్రి గారు సూచించారు. శాసనసభా వ్యవహారాల సంఘ సమావేశంలో నిర్ణయించిన విధంగా ప్రస్తుతం జరుగుతున్నదా?

శాసనసభా వ్యహారాల సంఘు సమావేశంలో మనం ఈ రోజు మరలా సమావేశమై అవసరమైతే పొడిగిద్దామన్నారు. కానీ ఇప్పటివరకు 5 రోజులు కాలయాపన చేశారు. శాసనసభలో చర్చ అసలు జరగలేదు. మరలా సభను నడపమని మీరు అడుగుతున్నారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభలో ఉండరు. ప్రధాన ప్రతిపక్ష నాయకులు ఎక్కడున్నారో తెలియదు.

(అంతరాయం)

ఈ రాష్ట్రంలో దళితులు, గిరిజనులకు సంబంధించి చట్టం చేస్తామంటే నేను సభకు రానన్నారు, రాలేదు. ఈ రాష్ట్రానికి సంబంధించిన రెండు కోట్ల మంది దళితులు, గిరిజనులకు సంబంధించి సబ్‌ప్లాన్ పెట్టాం. ఈ సభలో పెడితే చర్చించడానికి వారు లేరు.

(అంతరాయం)

సబ్‌ప్లాన్ అమలు గురించి చర్చిద్దామంటే ప్రధాన ప్రతిపక్ష నాయకులు సభలో లేరు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ సీట్ల నుంచి లేచి నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

MR.SPEAKER: Leave it at that. సభ నడవడానికి మనం ప్రయత్నం చేద్దాం.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, చివరిగా ఒక్క నిమిషం. దోచుకొన్నవారిని ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆ దోచుకున్నవారితో కలిసి ఈ ప్రధాన ప్రతిపక్ష పార్టీ మా మీద అవ్విశ్వాసం పెట్టింది. వారూ వారూ కలిసి మా మీద అవిశ్వాసం పెట్టారు. వారు వారితో పొత్తు పెట్టుకొని ఆ అవిశ్వాస తీర్మానంలో ఒకరికొకరు మద్దతు తెలుపుకొని మమ్మల్ని ప్రశ్నించే హక్కు, అధికారం ప్రధాన ప్రతిపక్షానికి ఎక్కడ ఉంది? ఇవాళ గాని, రేపు గానీ ఈ రాష్ట్రంలో అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేసేది అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ సభను సజావుగా నడిచేందుకు అందరూ సహకరించాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Please give us a chance to speak.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి (ముఖ్యమంత్రి)ః అధ్యక్షా, సభా సమయాన్ని సక్రమంగా ప్రజాసమస్యల పరిష్కారం గురించి వాడుకోవాల్సిన అవసరముంది. ఒకరినొకరు నిందించుకొని ప్రయోజనం లేదు. సభ ఎందుకు జరగడం లేదో మనందరికీ తెలుసు. బయట ప్రజలకు కూడా తెలుసు. సభ సజావుగా జరిగి ప్రజాసమస్యల గురించి మనమందరం కలసికట్టుగా చర్చించాలి. ఆయా పార్టీలకు ఆయా ప్రాధాన్యతలుంటాయి. ప్రభుత్వం నుంచి ఖచ్చితంగా మేం సమాధానం చెబుతాం. సమాధానం

చెప్పకుండా ప్రభుత్వం తప్పించుకోవాలనే ప్రయత్నం చేయదు. ఇక్కడ జరుగుతున్నదేమంటే ప్రతిపక్ష పార్టీలు కలిసి రావడంలేదు. వారు ఒక్కొక్క సమస్యపైన సభా నిర్వహణకు ఆటంకం కలిగిస్తున్నారు. దాని గురించి ప్రభుత్వాన్ని, అధ్యక్ష స్థానాన్ని, ఇతరులను నిందించడం మంచిది కాదు. సభ సక్రమంగా జరుపునేందుకు మనందరిలో మార్పు రావాలి తప్ప మరెవరూ ఏమీ చేయలేరు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు, చర్యలు ప్రజా సంక్షేమం దృష్టిలో పెట్టుకొని చేస్తున్నాం తప్ప మరేమీ కాదు. మొన్న జరిగిన "ఛలో అసెంబ్లీ" ఉద్యమంలో ప్రభుత్వం గానీ, పోలీసు విభాగం గానీ చాలా రెస్ట్రైన్‌తో ప్రజల ప్రాణాలను, ఆస్తులను కాపాడేందుకు చేశాం తప్ప వేరే ఉద్దేశంతో చేయలేదు. చాలా పెద్ద ఉద్యమమైనా చాలా తక్కువ మందిని అరెస్ట్ చేశాం. పది లక్షలు, ఇరవై లక్షలు, యాభై లక్షలు, ఇంటికొకరు వస్తారని చెప్పారు. ప్రభుత్వం నుంచి గానీ, పోలీసు శాఖ నుంచి గానీ చాలా తక్కువ అరెస్ట్‌లు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేశాం తప్ప తెలంగాణ ఉద్యమాన్ని, తెలంగాణ పట్ల ప్రజల్లో ఉన్న భావనను తగ్గించేందుకు కాదని స్పష్టంగా తెలియజేస్తున్నాను. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గానీ, సోనియా గాంధీ గారు గానీ తెలంగాణ గురించి తీవ్రంగా ఆలోచించడం జరుగుతున్నది. తెలంగాణ అంశం అంత సులువైన అంశం కాదని మనందరికీ తెలుసు. గత యాభై సంవత్సరాలుగా ఈ సమస్య ఉంది. దానిని పరిష్కరించేందుకు తీవ్రంగా ఆలోచిస్తున్నారు. త్వరలో నిర్ణయం తీసుకోవాలని మేం కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి, ప్రభుత్వం నుంచి కోరుతున్నాం. త్వరలో పరిష్కార మార్గం చూపించాల్సిన బాధ్యత మా పైన ఉంది కాబట్టి కేంద్ర ప్రభుత్వం తప్పకుండా చేస్తుందని ఆశిస్తున్నాను.

సమావేశాల పొడిగింపు విషయానికొస్తే ప్రస్తుతమున్న పనిదినాలను ప్రతిపక్ష పార్టీలు కలిసికట్టుగా సక్రమంగా వినియోగించుకోవాలని, ప్రజాసమస్యలకు పరిష్కార మార్గాలను శాసనసభలో రాబట్టేందుకు ఉపయోగించుకొనేలా మనందరం చేయాలి. ప్రస్తుతం రైతులకు వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది. వారికి కొరత ఉన్న విషయాలపై సభలో చర్చించి వారికి అందించేందుకు మనం కృషి చేసినచో రైతులకు మేలు కలుగుతుంది. ఇంక మిగిలిన నాలుగు రోజుల సమయాన్ని అయినా సక్రమంగా వినియోగించుకొని చర్చలో పాల్గొనాలని నేను సభ్యులందరకీ విజ్ఞప్తి చేస్తున్నాను.

మ.1.50

## 2013-14 సం॥ నికి

## గృహ నిర్మాణం, సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, వెనకబడిన తరగతుల సంక్షేమం, మైనారిటీ సంక్షేమం, మహిళా మరియు శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమ శాఖలకు చెందిన డిమాండ్లపై చర్చ

శ్రీ బి.దుర్గా ప్రసాదరావు (గూడూరు): అధ్యక్షా, మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: డిమాండ్స్ మీద మాట్లాడండి.

శ్రీ బి.దుర్గా ప్రసాదరావు: డిమాండ్స్ మీదనే మాట్లాడతాను సార్. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాను వచ్చిన తరువాత, దాదాపుగా 30 సంవత్సరాల తరువాత ముఖ్యమంత్రి గారికి ఇందిరా గాంధీ గారు కలలోకి వచ్చారు,  అందుకే ఇందిరమ్మ కలలు నిజమయ్యాయి. ఇది నాకర్థం కాలేదు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాను ఉప ప్రణాళిక ద్వారా ఎస్సీలకు, ఎస్టీలకు కేటాయించిన నిధులు సక్రమంగా అమలవుతాయా? ఈ కార్యక్రమంలో దీన్ని ఒక ప్రోగ్రామ్‌గా పెట్టుకున్నందుకు, ఎవరికీ గుర్తుకు రాని ఇందిరా గాంధీని వారు గుర్తుచేసినందుకు ఒకసారి వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఇందిరా గాంధీ గారు ఉన్నప్పుడు ఆ రోజు ఉన్న పరిస్థితుల్లో దళితులు ఎందుకు ఆకర్షితులయ్యారంటే ఆమె గరీభీ హఠావో అనే నినాదం పెట్టారు. ఆ కార్యక్రమం జరిగింది. దాని తరువాత ఆ కార్యక్రమం గరీభీ ఉఠావో అయిపోయింది. 2005వ సంవత్సరం నుంచి 2012 వరకు ఎస్సీ ఉపప్రణాళికలో రూ.17,427.06 కోట్ల నిధులు దారి మళ్లాయి. ఎస్టీ ఉపప్రణాళికలో రూ.4313.16 కోట్లు దారి మళ్లాయి. మొత్తం రూ.21740.22 కోట్లు దారి మళ్లాయని మన గణాంకాలు చెబుతున్నాయి. ఈరోజు ఒక కార్యక్రమం పెట్టారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లానుకి తీవ్రమైన ప్రచారం కల్పించారు. ప్రతిపక్షాలు అంతా వ్యతిరేకించారనే అర్థం వచ్చేలా చాలా సభల్లో కూడా మాట్లాడారు.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మంత్రి గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది, ప్రభుత్వం చేస్తుందన్నారు. మేమందరం ప్రజా ప్రతినిధులం, మేము కూడా ప్రభుత్వంలో భాగమే. అందుకనే మండుటెండలో ఎస్సీ, ఎస్టీ హ్యాబిటేషన్స్‌కు వెళ్లినప్పుడు అధికార యంత్రాంగం అంతా వచ్చింది. తరువాత ఎస్సీ లొకాలిటీకి వెళితే అంగన్‌వాడీ పాఠశాల లేదు. ఉన్న పాఠశాలలు కూడా శిధిలావస్థలో ఉన్నాయి. కాంపౌండ్ వాల్ లేదు. రోడ్లు లేవు. సైడ్ కాలువలు లేవు. త్రాగడానికి నీరు లేదు. నెత్తిన కుండ, బయట ఎండ, బోరులో నీరు రాని పరిస్థితి ఉంది. ఈ పరిస్థితుల్లో అక్కడున్న అధికారులందరినీ స్పష్టంగా కోరాము. మనమందరం వచ్చినందు వలన అయిన వ్యయం, ప్రచారం, కళాజాతాలు వీటికి పెట్టిన ఖర్చు సక్రమంగా వినియోగించి ఉంటే ప్రతీ మండలంలో 10 హ్యాబిటేషన్స్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలైనటు వంటి త్రాగు నీరు గానీ, డ్రైనేజీ సౌకర్యం ఏర్పాటు చేసే అవకాశం ఉండేది. ఆ విధంగా కాకుండా ప్రతీ హ్యాబిటేషన్‌ను మనం చూడాలి, ప్రతీ పల్లె కూడా చూడాలని చెప్పారు. చూసి వచ్చిన తరువాత ఆ హ్యాబిటేషన్స్‌లలో ఉన్న దళితులు, గిరిజనుల యొక్క అభిప్రాయం మేరకు అవన్నీ రిజల్యూషన్‌లో రాయడం జరిగింది. ఇప్పటి వరకూ ప్రభుత్వం ఏమి చేయాలి, వాళ్ల హ్యాబిటేషన్‌కు ఎంత

డబ్బులు ఖర్చు పెట్టగలము అనే విషయంలో స్పష్టత ఇవ్వని పరిస్థితి ఉంది. నాకు ఈ మధ్యనే రూ.25 లక్షలు ఎంఎల్ఏ గ్రాంట్ రిలీజ్ చేసారని లెటర్ వచ్చింది. నేను మొన్న శనివారం రోజు ఆ రూ.25 లక్షలు త్రాగునీటి సౌకర్యానికి, ఇందిరమ్మ కలలకు ఆ నిధులను మళ్లించడం జరిగింది.

నేను ముఖ్యమంత్రి గారిని స్పష్టంగా అడుగుతున్నాను. ఎస్సీ లొకాలిటీలో, ఎస్టీ లొకాలిటీలో సమాజ వికాస మందిరం కట్టించగలమా? ఏ కార్యక్రమం చేయగలము? ఆర్‌డబ్ల్యూఎస్ డిపార్ట్‌మెంటు నిర్వీర్యమై పోయింది. కాబట్టి వ్యక్తిగత అవసరాల కంటే మీరిచ్చిన ఇందిరమ్మ కలల్లో మీరిచ్చిన డ్రింకింగ్ వాటర్ ఏర్పాటు కొరకు ఆర్‌డబ్ల్యూఎస్ వాళ్లకు నిధుల కేటాయింపు లేదు. ఆరోజు 17 అంశాల్లో అప్‌గ్రేడ్ కొరకు పంపించాము. ఈరోజుకి ఒక్క బోరు కూడా మంజూరు కాలేదు. ఒక్క రోడ్డు కూడా మంజూరు కాలేదు. ఒక్క అంగన్‌వాడీ కేంద్రం మంజూరు కాలేదు. ఒక్క సమాజ వికాస మందిరం మంజూరు కాలేదు. అక్కడున్న దళిత వాడలో మట్టి రోడ్డు వేసుకోవడానికి ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులు కూడా వ్యృ గ్యమైపోయాయంటే ఆశ్చర్యకరమైన పరిస్థితి. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా ప్రతినిధులు రెండు, మూడు సార్లు గ్రామ సభలు పెట్టారు. ఆ గ్రామ సభల్లో ఏవైతే నిర్ణయాలు తీసుకుంటున్నారో దాని ప్రకారం ఆ ప్రాంతంలో రోడ్లు వగైరా సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు గానీ వాటికి సంబంధించి ఎప్పుడు అడిగినా ఇంకా ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదని చెబుతున్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఎప్పుడో మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. వాళ్లకు రోడ్డు సౌకర్యం, విద్యా సౌకర్యం లేదు. పరిస్థితి చాలా దారుణంగా ఉంది. హాస్టల్స్‌లో ముఖ్యమంత్రి గారు రాత్రిళ్లు బస చేసారు. అన్నీ చూసారు. తేదీ 03.06.2013న సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించి 185 హాస్టళ్లు మాత్రం మంజూరు చేయడం జరిగింది. అంటే ఈ రాష్ట్రంలో మనకు సమస్య ఉన్నది 185 హాస్టళ్లలో మాత్రమేనా? ప్రతీ నియోజక వర్గంలో నాలుగైదు హాస్టల్ బిల్డింగులు చాలా దారుణంగా ఉన్నాయి. నేను ముఖ్యమంత్రి గారికి కూడా లిఖిత పూర్వకంగా తెలియచేసాను. కనీసం రూ.25 లక్షలు పెట్టి ప్రతీ హాస్టల్‌ను మరమత్తు చేసే కార్యక్రమం లేదంటే ఒక డార్మెటరీని నిర్మించే కార్యక్రమం లేదా ఒక కొత్త బిల్డింగును నిర్మించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని చెప్పాము.

ఈరోజున సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటులో నూతన ప్రక్రియ వచ్చిన తరువాత దాదాపు 18 శాతం విద్యార్థులు హాస్టళ్లను వదిలి వెళ్లడం జరిగింది. ఈరోజు రెసిడెన్షియల్ స్కూల్ సిస్టమ్ పెట్టారు. ఎక్కువ మార్కులు వస్తున్నాయా, తక్కువ మార్కులు వస్తున్నాయా అనేది సంబంధం లేకుండా లాటరీ సిస్టమ్ పెట్టారు. ఆ లాటరీ సిస్టమ్ పిచ్చివాడి చేతిలో రాయి లాగా ఉంది. ఎంఎల్ఏలను సభ్యులుగా చేసారు. మమ్మల్ని రాళ్లతో కొడతారని మేమెవరమూ ఆ సమావేశాలకు వెళ్లలేదు. విద్య లాటరీ క్రింద వస్తుందా? ఎస్సీ హాస్టళ్లలో దాదాపు యాభై శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ మధ్యనే సర్వీస్ కమీషన్ ద్వారా కొన్ని పోస్టులను భర్తీ చేసినట్లున్నారు. వచ్చిన వాళ్లు కూడా కౌన్సిలింగ్ కాబట్టి రోడ్డు ప్రక్కన ఉన్న

బిల్డింగులో తప్ప మూరు మూల ప్రాంతాలకు వెళ్లి పని చేసే పరిస్థితి లేదనే విషయాన్ని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాను వచ్చిన తరువాత దానికి బహుళ ప్రచారం వచ్చింది. నేను మా జిల్లా పేపరు చూస్తే ఈ కుటుంబంలో ఈ పథకం వలన ఇంత ప్రయోజనం చేకూరింది, ఈ పథకం వలన ఇంత కార్యక్రమం జరిగింది అని ప్రధానంగా ఉంది. అసలు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లానుకు సంబంధించి ఇంకా పూర్తి స్థాయిలో బడ్జెట్ కూడా కేటాయించలేదు. ఫార్మల్‌గా ఇచ్చిన జీఓ నెం.32, తేదీ 03.06.2013 లో 185 హాస్టల్స్‌కి అనుమతి ఇచ్చారు. అంటే అక్కడితో ఎస్సీ హాస్టల్స్ పరిస్థితి అయిపోయిందా? ఇక రెసిడెన్షియల్ స్కూల్ సిస్టమ్‌లో విపరీతమైన డిమాండ్ ఉన్నప్పుడు కనీసం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాను కింద అదనంగా సీట్లు కేటాయించి వాళ్లకు కొత్తగా మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత కూడా ఉంది. సోషల్ వెల్ఫేర్‌లో చదువుకుంటున్న విద్యార్థిని రెసిడెన్షియల్ స్కూల్లో చేర్పిస్తామంటాడు. రెసిడెన్షియల్ స్కూల్ సిస్టమ్ జరగకపోతే లాటరీ సిస్టమ్ ఉంది. ఈ లాటరీ సిస్టమ్ మీద ముఖ్యమంత్రి గారు సవివరమైన వివరణ తెప్పించాలని మనవి చేస్తున్నాను. ఎందుకంటే రెసిడెన్షియల్ స్కూలులో భోజనం ప్రక్రియ మొదలు పెట్టిన తరువాత, రెగ్యులర్ హాస్టళ్లలో కూడా మెనూ మారిన తరువాత ఇంకా ఈ హాస్టళ్లలో చేరాలనే ఆలోచన రాకుండా ఎందుకు ఆ విధంగా చేరుతున్నారనే విషయాన్ని పరిశీలిస్తే ఎక్కడో లోపం ఉందని స్పష్టంగా అర్థమవుతున్నది.

మ.2.00

ఆ లోపాన్ని సరిదిద్దాల్సిన బాధ్యత అధికారులపైన వుంది కాబట్టి, వారికి తగు ఆదేశాలివ్వాల్సిన బాధ్యత మన ముఖ్యమంత్రి గారిపైన కూడా వుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఎస్టీల విషయానికి వచ్చేసరికి నామమాత్రంగా కూడా సరైన వసతులు ఆశ్రమ పాఠశాలల్లో లేవు. వాటి పని విధానాన్ని పర్యవేక్షిస్తున్న వాళ్లెవ్వరు సార్? ఎంతసేపూ అక్కడికి వెళ్లకుండానే ఏవో నివేదికలు తెప్పించుకునే పరిస్థితి వుంది. ఈ రోజు మనం చేపడుతున్న కార్యక్రమాలను ఒక్కసారి పరిశీలిస్తే, రాష్ట్రంలో ఎస్సీ కమీషన్ గాని, ఎస్టీ కమీషన్ గాని లేదు. ఆ కమీషన్లలో ఛైర్మన్లను ఎప్పుడు భర్తీ చేస్తారో తెలియదు. ఎందుకంటే, ప్రతి గ్రీవెన్స్ గాని, ప్రతి సంఘటనను గాని ఎమ్మెల్యే దగ్గరకి వచ్చి చెప్పే ఆలోచనా ధోరణి ప్రస్తుతం పూర్తిగా మారిపోయింది.  ఎస్సీ, ఎస్టీ కమీషన్లుంటే వాటికి ఒక చట్టబద్ధత వుంటుంది కాబట్టి, తమకు జరిగిన అన్యాయాన్ని గాని, ఇబ్బందులను, కష్టనష్టాలను గాని కమీషన్‌కు నివేదించుకునేందుకు వీలుంటుంది.

ఉదాహరణకు మా జిల్లాలోని గూడూరు మండలంలో కుందపూర్ గ్రామంలో క్వారీలున్నాయి. ఆ క్వారీ యాజమాన్యం చేపడుతున్న బ్లాస్టింగ్స్ వల్ల ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతుంటే దానిపైన ఎంక్వైరీ చేయాల్సిన అధికారులు ఎంక్వైరీ ఆపేసి, తిరిగి గిరిజనులపైనే పోలీస్ కేసులు బనాయించే

దౌర్భాగ్యమైన, నికృష్టమైన పరిస్థితి ఈ రోజు రాష్ట్రంలో వుందని తెలియజేస్తున్నాను. ఎస్పీ దగ్గరకు పోయినా, కలెక్టర్ దగ్గరకు పోయినా వాళ్ల క్రింద వుండే సిబ్బందికి వాళ్లు ఆదేశాలిస్తున్నారు. ఆ సిబ్బంది కూడా క్వారీ యాజమాన్యానికే సపోర్టు చేస్తున్నారు. నేను, నాతోబాటు మా చుట్టుప్రక్కల నియోజకవర్గాలైన వెంకటగిరి, సూళ్లూరుపేట ఎమ్మెల్యేలు కలిసి ఆ ప్రాంతానికి వెళ్లి మీ కష్టాలేమిటని అక్కడి గిరిజనులను అడిగితే వాళ్లు మాకు అర్జీలిచ్చారు. మైనింగ్ శాఖ అలసత్వం వల్ల ఈ బ్లాస్టింగ్స్ జరుగుతున్నాయి. సాయంత్రంపూట చూస్తే చుట్టుప్రక్కలంతా హిందీ సినిమా నిషాంత్‌లో మాదిరిగా పొగ కమ్ముకుని వుంది.

మా గూడూరు డివిజన్‌లో వీరపాండ్యన్, నివాస్ అని ఇద్దరు నిజాయితీపరులైన ఐఏఎస్ అధికారులు వున్నారు. 10 నెలల్లో ఒకాయన్ని బదిలీ చేశారు, మరో 8 నెలల్లో ఇంకొకాయన్ని బదిలీ చేశారు. వాళ్లిద్దరు ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి ఒక ప్రణాళిక తయారు చేసి, ఏఏవై కార్డ్స్ విషయంలో గాని, భూ పంపిణీ విషయంలో గాని స్పష్టమైన అవగాహనతో పని చేయాలనుకున్న ఆ అధికారులను బదిలీ చేశారు. కాబట్టి, వాళ్ల స్థానంలో నిజాయితీపరులైన అధికారులను మాత్రమే నియమించాలి సార్. ఎందుకు చెబుతున్నానంటే, ఒక రెవిన్యూ డివిజన్‌లో 3 నియోజకవర్గాలున్నాయి. అందులో రెండు ఎస్సీ నియోజకవర్గాలు. అలాంటిచోట్ల ఎస్సీ అధికారులకు పోస్టింగ్ ఇవ్వకపోతే ఎస్సీలకు ఏ విధంగా న్యాయం జరుగుతుంది?

సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటుకు సంబంధించి వరగలి అనే ఊళ్లో ఒక హాస్టల్ బిల్డింగ్‌కు భూమిని చూడమన్నారు. అక్కడకు పోయి ఒక ఆసామికి సంబంధించిన భూమిని చూస్తే, దాంట్లో ఆయనకు వంద మామిడి మొక్కలతో తోట వుంది. మంచి అధికారులను తీసేసి, పనికిమాలిన వాళ్లని అక్కడ నియమించారు. ఆ అధికారి మండలాఫీసులో కూర్చుని, రెండు చెట్లే వున్నాయని రిపోర్టు ఇచ్చారు. ఆ ఆసామి కడుపుమండి హైకోర్టును ఆశ్రయిస్తే, హైకోర్టు పరిశీలించమని ఆదేశాలిస్తే, తిరిగి జిల్లా కోర్టు ఆదేశాల మేరకు కమీషనర్ వెళితే వంద చెట్లున్నాయని తేల్చారు. అందుకే నేను ఏమంటున్నానంటే గతంలో ఏవైతే తప్పులు జరిగాయో, అవి మళ్లీ జరగకుండా చూడండి. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ వచ్చిన తరువాత, మీరు నిధులు మంజూరు చేసిన తరువాత, భవన నిర్మాణం జరగాలంటే అది వినియోగించుకునేందుకు పనికివస్తుందా, పనికి రాదా అన్నది నిర్ధారణ చెయ్యమంటే, వాస్తవ స్థితిగతులను పరిశీలించే అధికార యంత్రాంగం మీ దగ్గర కొరవడిందనేది ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఎందుకంటే ప్రతిదీ రికార్డెడ్‌గా వుంది. హైకోర్టు నుండే అదేశాలు వచ్చాయి కాబట్టి, దీన్లో ఎలాంటి ఇతర విషయాలుండవు. దీనిపైన సర్దుబాటు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

ఇక ఎస్సీ కార్పోరేషన్‌కు వస్తే, ఒకనాడు గుప్తుల కాలం నాటి స్వర్ణయుగంలా వుండేది. ఈ రోజు ఎస్సీ కార్పోరేషన్ మొత్తం బూజు పట్టి పోయింది. తట్టి, ముట్టి, కర స్పర్శ చేసి మీకు ఆర్థిక పరిపుష్టి కలుగజేస్తాం అంటూ, దళితులకు సహాయం చేయండని నేరుగా బ్యాంకుకు ఒక లెటర్ ఇస్తాము. స్టీరియో టైప్ రూ.30,000/- రుణం. దాంతో క్లోజ్ అయిపోతుంది. బ్యాంకు మేనేజరు ఆ రూ.30,000/- మొత్తంలో, రూ.10,000 డిపాజిట్ చేయమంటున్నాడు. బర్రెల కొనుగోలుకు లోనిస్తే, ఒక బర్రెను ముందిచ్చి, ఆర్నెల్లు గడిచిన తరువాత అది పాడి బర్రె అయ్యి, పాలిచ్చే బర్రె అయితే, తద్వారా ఆర్థికంగా లాభపడి బ్యాంకుకు లోను కట్టగలడు. ఆ విధంగా జరగడం లేదు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ విషయంలో తమకు కూడా తెలియజేశాము. బ్యాంకు లింకేజీ లేకుండా, బ్యాంకుతో సంబంధం లేకుండా దళితులకు ఒక స్కీం ప్రకారం లోన్లు మంజూరు చేయగలిగితే తప్ప అట్టడుగున వున్న వారు దారిద్ర్య రేఖ నుండి పైకొచ్చే పరిస్థితి ఈ రోజున లేదనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అందువల్ల నామమాత్రంగా 2009లో ఒక స్కీం తయారు చేశారు. దానికి సంబంధించి ఒక ప్రణాళిక తయారు చేశారు. దానికి కూడా వర్క్‌షాప్ పెట్టారు. ఆ వర్క్‌షాప్ ద్వారా ఫిబ్రవరి, 2009 లో ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ పాలసి (ఏఐఐపిపి) సమావేశంలో అప్పటి ముఖ్యమంత్రి గారు హామీనిచ్చారు. వారు ఏమన్నారంటే - మీకు బర్రెనిస్తేనో, గొర్రెనిస్తేనో, లేకపోతే మరొకటి చేస్తేనో మీ కుటుంబాలు బాగుపడవు కాబట్టి మీలో విద్యావంతులైన వ్యక్తులు వుంటే రూ.5 కోట్ల వరకు బ్యాంకు గ్యారంటీ లేకుండా ఎస్సీలకు రుణాలిస్తామని చెప్పారు. అయితే, మన దగ్గర ప్రచార ఆర్భాటం ఎక్కువ, ఫలితం తక్కువ. దాన్ని అమలు జరిపేది కూడా మృగ్యమైపోతోంది. ఎందుకంటే, ఏదైనా ఒక కార్యక్రమం చేయాలంటే మాసివ్‌గా చేస్తున్నామంటారు.

ఇటీవల పేపర్లలో చూసిన తరువాత ముఖ్యంగా మీకు అమ్మ హస్తం పథకం గురించి చెప్పాలి. 9 రకాల వస్తువులు రూ.125కి ఇస్తున్నాము, దానివల్ల మీకెంతో ప్రయోజనం చేకూరుతుందంటున్నారు. 5 నుండి 7 వస్తువులకు మించి ఇచ్చే పరిస్థితి ఎక్కడా ప్రస్తుతం లేదు. ఒక వేళ ఇచ్చినా ఇక్ష్వాకుల కాలం నాటి ముక్కిపోయిన, పురుగులు పట్టిన వస్తువులనే ఇస్తున్నారు. వాటిని సరిచేయాల్సిన అవసరముంది. ఎస్టీలందరికీ ఏఏవై కార్డులిస్తామని ఇందిరమ్మ కలలు కార్యక్రమంలో చెప్పడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌లో రేషన్‌కార్డుపైన ఒక కుటుంబానికి 35 కేజీల బియ్యమిస్తామని చెప్పారు. అయితే, ఎస్టీలకిస్తే, మా సంగతేమిటని ఎస్సీలు ప్రశ్నిస్తున్నారు. ఎవరికైనా ఒక ప్రయోజనాన్ని చేకూర్చాలనుకున్నప్పుడు, ఎస్సీ ఉప ప్రణాళిక వేరు, ఎస్టీ ఉప ప్రణాళిక వేరు. దానికి సంబంధించినటువంటి మొత్తాన్ని ప్రత్యేకంగా కేటాయించాలి. ఏది ఎవరికి కేటాయించినా కూడా ప్రయోజనం శూన్యంగా వుంది. ఏఏవై కార్డ్సు ఇవ్వమంటే నేరుగా డీలర్లకే ఇచ్చి మీరే డిస్ట్రిబ్యూట్ చేయమనే అధికారయంత్రాంగం మన రాష్ట్రంలో వుంది. ఎందుకంటే ప్రతిపక్షాల వాళ్లం డివిజన్‌లో వున్నాం కాబట్టి, అట్లా వుందా, లేకపోతే రాష్ట్రం మొత్తం మీద కూడా అలాగే వుందా అనేది అర్థం కావడం లేదు. కాబట్టి, ప్రధానంగా 2,500 నుండి 10,000 పై చిలుకు రేషన్ కార్డులు ఒక్కో నియోజకవర్గంలో ఇవ్వాల్సిన ఆవశ్యకత వుంది. వీళ్లలో 60 శాతం మంది

ఎస్సీ, ఎస్టీలున్నారంటే, అది అసత్యం కాదు. ఎందుకంటే ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలులో మనకున్న ఆలోచనా విధానాన్ని క్రమపద్ధతిలో పెట్టి తద్వారా ప్రయోజనాలు అందరికీ అందేలా చూడాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం. ఏ దశలో కూడా మా పార్టీ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలు జరపరాదని గాని, దీన్ని దూరంగా పెట్టమని గాని చెప్పలేదు. మేం చెప్పిన అంశాలు వేరు, మీరు అనుకున్నటువంటి అంశాలు వేరు.

ఈ రోజు ఎస్టీ కార్పోరేషన్‌లో వున్న పాఠశాలల్లో సక్రమంగా పుస్తకాల పంపిణీ జరగలేదు. ఇప్పటి దాకా ప్రాథమిక పాఠశాలల్లో, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో పుస్తకాల పంపిణీ జరగలేదు. కాస్మొటిక్ చార్జీలు గాని, చలికాలం వస్తున్నా దుప్పట్లు కూడా పంపిణీ చేయలేదు. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే – మన వాళ్లు రోడ్లు వేస్తుంటారు. ఎండా కాలమంతా వదిలేసి, వర్షా కాలంలో తారు రోడ్లు వేస్తుంటారు. వచ్చిన వర్షాలకు రోడ్లు గుంతలు పడిపోతాయి, మళ్లీ రోడ్డు కనిపించదు. పరిస్థితి అలా వుంది. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలుతీరు సక్రమంగా జరగాలని ముఖ్యమంత్రి గారు ఆకాంక్షిస్తున్నారు. అందుకనే వారు ఎక్కడికిపోయినా, హాస్టళ్లను అబ్జర్వ్ చేయడము, రెసిడెన్షియల్ స్కూలు ఆవరణలో వుండటం జరుగుతోంది. కీ.శే. నందమూరి తారకరామారావు గారు రెసిడెన్షియల్ స్కూల్ సిస్టం పెట్టారు. ఆ రోజు ఆయన పెట్టిన సిస్టం, ఆ రోజున ఉన్న ధరలు, ఆ రోజున ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థులు ఈ రోజు చాలా చోట్ల ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా వున్నారు. ఉదాహరణకు సర్వేల్ హైస్కూలు విద్యార్థులు ప్రస్తుతం డిఐజి ర్యాంకులో కూడా వున్నారు.

మ.2.10

నేను ఏమి చెబుతున్నానంటే, ఆ రోజు ఉన్న జనాభా వేరు ఈ రోజు ఉన్న జనాభా వేరు. దాదాపు జనాభా రెట్టింపు అయ్యింది. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఏవైతే కోర్కెలను తీర్చాలో, పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వారికి అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అలాగే ఎస్సీ, ఎస్టీ కమీషన్ గురించి చెప్పాము. ప్రధానంగా కోనేరు రంగారావు గారి సిఫార్సులు ఉన్నాయి సార్. పెద్దాయన భూ పంపిణీ చేసే విషయంలో కనీసం రెండున్నర ఎకరాలు ఇవ్వాలని చెప్పారు. మీరు ఆరో విడతలో గానీ అయిదవ విడతలో గానీ నాలుగవ విడతలో గానీ మూడవ విడతలో గానీ ఏ ప్రాంతంలో ఎక్కడైనా ఆయన చెప్పిన సిఫార్సులను అమలు చేశారా? అని అడుగుతున్నాను. ఈ రోజు మీరు పనికి రాని భూములిచ్చారే గానీ, దళితులకు గానీ గిరిజనులకు గానీ క్రొత్తగా వ్యవసాయ భూములేమైనా మీరు ఇచ్చారా? అని అడుగుతున్నాను. అనర్గళంగా ఒక డేటా దాంతో పాటు స్టాటిస్టిక్స్‌ని కూడా ఇస్తున్నాం. వాస్తవాలను పరిశీలిస్తే చాలా దూరంగా ఉన్నాయి. జస్టిస్ పున్నయ్య గారు ఇచ్చిన 42 సిఫార్సులు ఉన్నాయి. జస్టిస్ పున్నయ్య గారు ఇచ్చిన సిఫార్సుల్ని ఆ రోజు మా ప్రభుత్వం యధావిధిగా అమలు జరగడానికి శ్రీకారం చుట్టింది. మరి ఈ రోజు వరకు ఆ సిఫార్సుల్లోని ఏ అంశానికైనా

ప్రాధాన్యతనిచ్చి అమలు చేయడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేసిందా? అని అడుగుతున్నాను. దాని పైన కమీషన్‌ని కూడా ఇప్పటి వరకు నియమించలేదు. ఎస్సీ,ఎస్టీ కమీషన్‌ని నియమించలేదంటే సరైన వ్యక్తులు దొరకలేదో లేక ప్రభుత్వానికి విశ్వాసపరులైన వ్యక్తులు దొరకలేదో నాకు అర్థంకాలేదు. విశ్వాసపరులైన వ్యక్తులు ప్రభుత్వానికి దొరికే లోపల దళితులు-గిరిజనులు ఏమి కావాలనేది నా ప్రశ్న. నిజాయితీ పరులైన దళితులు, గిరిజనులకు సంబంధించిన అధికారులు ఎవరైనా పని చేస్తుంటే యుద్ధప్రాతిపదికన వారిని బదిలీ చేసే కార్యక్రమాలను చేపడుతున్నారు. ఒక హాస్టల్ గురించి ఇప్పుడు చెప్పాను. వంద చెట్లు ఉంటే రెండు చెట్లు ఉన్నాయని ఎమ్మార్వో చెబుతున్నాడు. ఎంత ఘోరమైన పరిస్థితి సార్.

ముఖ్యంగా ఈ రోజు ఉప సభాపతి స్థానంలో తమరు ఉన్నారు. లోక్‌సభ స్పీకర్‌గా శ్రీ జిఎంసి బాలయోగి గారిని, మన రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా శ్రీమతి కె.ప్రతిభా భారతి గారిని రాష్ట్రపతిగా శ్రీ కె.ఆర్.నారాయణన్ గారిని నియమించడంలో మా ప్రియతమ నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రధాన భూమికను పోషించారు. ఈ విషయంలో అందరు కూడా మా పార్టీని అప్రీషియేట్ చేయడం జరిగింది. ఇంతకు ముందు గౌరవ మంత్రి గారు మాట్లాడుతూ ఆయన చెప్పే పద్ధతి నాకు అర్థం కాలేదు.

(అంతరాయం)

ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ మీద మేము మాట్లాడుతున్నాము. జరిగిన విషయాలనే చెబుతున్నాము. జరుగుతున్న అవకతవకల పైన సంపూర్ణంగా సమగ్రంగా చర్చించకపోతే ఫలప్రదమైన ప్రయోజనం ప్రభుత్వానికి ఏ విధంగా లభిస్తుందని అడుగుతున్నాను. మీరు సిమెంట్ కాలువలను ఎప్పుడు ఇస్తారు? మేము రిజల్యూషన్‌లో లిఖితపూర్వకంగా ఇచ్చాము. సిమెంట్ రోడ్లు ఎప్పుడు ఇస్తారు? నియోజకవర్గాలకు బోర్లు ఎప్పుడు ఇస్తారు? నా వంతు వచ్చిన రూ.25 లక్షలను కలెక్టర్ గారికి రాసిచ్చేశాను. ఏదో బేషరతుగా 2013-14 సంవత్సరానికి రూ.25 లక్షలు ఇచ్చారు. ఒక్క రూపాయిని కూడా నేను పెట్టుకోలేదు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన ఇందిరమ్మ కలలు కార్యక్రమం నిమిత్తం మొత్తం ఇచ్చేశాను. ఈ ఇందిరమ్మ కలలు కార్యక్రమాన్ని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్‌లో పెట్టారు. కాబట్టి ప్రతి గ్రామ పంచాయితీకి కనీసం రూ.10 లక్షలు కేటాయించాలి. అది అంగన్‌వాడీ భవనాల కొరకు కేటాయిస్తారా? సమాజ వికాస మందిరాల కొరకు కేటాయిస్తారా? సిసి రోడ్ల కొరకు కేటాయిస్తారా అనేది మీరే చూడండి.

ఆర్‌డబ్లుఎస్ డిపార్ట్‌మెంట్‌లో ఘోరాతిఘోరమైన పరిస్థితి ఉంది. నీళ్లు లేవు, తీరప్రాంతంలోని మహిళలు నెత్తిన కుండ పెట్టుకొని మైళ్ల దూరం వెళ్లి నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉంది. నెత్తిన కుండ

బయట ఎండ, ఇందిరమ్మ కలలు కార్యక్రమంలో మేము తిరిగే సందర్భంలో ఉక్కపోత తప్ప ఎక్కడా ఎవరూ ప్రశాంతంగా రాలేదు. చాలా ప్రాంతాల్లో దళిత వాడలకు మంచి నీరు సరఫరా చేస్తామని జిల్లా అధికారులు చెప్పారు. అయినా ఎక్కడా సరఫరా చేయలేదు. ఆర్‌డబ్లుఎస్ అధికారులు నివేదికను ఇవ్వాలి. ఎమ్మార్వో రిపోర్ట్ రాయాలి. నెలా పదిహేను రోజులు అయ్యింది.. మాకంటే మీరేదో క్వార్టర్స్ ఇచ్చారు నీళ్లొస్తున్నాయి. ఇల్లు వాకిలి ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే దళితుల పరిస్థితి ఏమిటి? ఇందిరమ్మ కలలు కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్‌లో మేము తిరిగిన మొత్తం హాబిటేషన్స్ పరిస్థితి ఏమిటి? వాళ్లకు ప్రభుత్వం ఏమి చేయబోతుందో స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

అంతేకాకుండా ఈ రోజు అన్ని ప్రాంతాల్లో కరెంట్ ఉండటం లేదు. కరెంట్ లేకపోయినా వాళ్లు ఏమంటున్నారంటే నాలుగు స్థంభాలు వేయించు, రెండు బల్బులు వేయించమంటున్నారు. దానిని గమనించి సుమారు రూ.6,00,000 లను స్ట్రీట్ లైట్ల నిమిత్తం ఎమ్మెల్యే నిధుల నుండి ఇచ్చాను. నాకు ఎమ్మెల్యే నిధులుగా ఒక్క రూపాయి వస్తే ప్లానింగ్ బోర్డ్ ఛైర్మన్‌కి అర్ధ రూపాయి వెళ్లుతుంది. నా మీద సైంధవుడు మాదిరిగా కాసుకొని కూర్చున్నాడు. ఇంతకు ముందు స్పీకర్ గారు ఆర్థిక మంత్రి గారితో మాట్లాడి ఈ సారి వచ్చే నిధుల్లో కోటి రూపాయలు ఇస్తాము. ఎమ్మెల్యేకి యాభై లక్షలు ఇస్తామని చెబుతున్నారు. మరి ఇస్తారో లేదో తెలియదు. మొన్న రిలీజ్ అయిన దానిని బట్టి చూస్తే ప్లానింగ్ బోర్డ్ ఛైర్మన్‌కి రూ.25 లక్షలు, ఎమ్మెల్యేకి రూ.25 లక్షలు రిలీజ్ చేయమని లెటర్ ఇచ్చాం. నిధులు ఎప్పుడు వస్తాయో తెలియదు. అవి వచ్చే లోపు ఏమి జరుగుతుందో అర్థం కాని పరిస్థితి ఉంది. కాబట్టి ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్లకు ఆర్థిక పరిపుష్టిని చేకూర్చండి. అవి నీరసించిపోయాయి. ఈ మధ్య నేను ఒక గిరిజన వాడకు వెళ్లాను. ఏమయ్యా ఎప్పుడూ వలలు సైకిళ్లే ఇస్తారా? టాటా ఏసీలేమైనా ఇప్పిస్తారా? అన్నాడు. ముందు నాకు అర్థం కాలేదు. టాటా ఏసీ అంటే ఫోర్ వీలర్ బండి సార్. వాళ్లను చూసి నేను చాలా సంతోషపడ్డాను. ఆ కుర్రాడు నా దగ్గరకు వచ్చి నన్ను అడిగాడు. ఎప్పుడొచ్చినా మీరు సైకిళ్లు వలలే ఇప్పిస్తారా టాటా ఏసీ లేక ఫ్యాన్సీ షాపు వంటివి పెట్టించరా అని అడిగారు. అందుకని ప్రధానంగా మనం ప్రజలకు ఏది అవసరమో ప్రజాభీష్టాన్ని దృష్టిలో పెట్టుకొని, దళితులు ఏమి కోరుకుంటున్నారు? గిరిజనులు ఏమి కోరుకుంటున్నారు? ఏ రకమైన ఉపాధి సౌకర్యాలను కోరుకొంటున్నారు? అనే దానిని గమనించి అమలు జరిపే దానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా కోరుతున్నాను.

ఎస్సీ ఎస్సీ సబ్‌ప్లాన్ ఛైర్మన్ గారు కూడా ప్రస్తుతం ఇక్కడ లేరు. సబ్‌ప్లాన్ ఛైర్మన్ గారు ఉంటే వారికి లిఖితపూర్వకంగా కూడా కొన్ని కార్యక్రమాలను రాసి ఇచ్చాము. దాంట్లో కొన్ని విషయాలను ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. గతంలో ఎస్సీలకు కేటాయించిన ఇందిరమ్మ ఇళ్లకు 20,000 కేటాయిస్తామని చెప్పారు. ఆ 20,000ను కేటాయించలేదు. 20,000ను కేటాయిస్తారని ఎదురు చూస్తున్నారు. దానిని కూడా క్లియర్ చేయాలి. దాదాపు అన్ని లెక్కలు చెబుతున్నారు, స్టాటిస్టిక్స్

వస్తున్నాయి. దాదాపు చాలా కాలనీల్లో ఇంకా నెత్తిన కప్పు లేదు. లింటల్ లెవల్‌కి వచ్చి ఆగిపోయాయి. వాటిని పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. అందుకని నేను ఏమంటున్నానంటే దీని పైన ఒక నివేదికను తెప్పించుకోండి. ఎక్కడ ఇబ్బంది జరిగింది? ఎన్ని సంవత్సరాల క్రితం ఇబ్బంది జరిగింది అనేది.

పొరపాటున మాకు 1,000 ఇళ్లు ఇస్తామన్నారు. ఇప్పటి వరకు ఎమ్మెల్యే అయిన తర్వాత ఒక్కటి కూడా ఇళ్ల కోటాలో రాలేదు. రచ్చబండ కార్యక్రమం సందర్భంలో 1,000 ఇళ్లు ఇస్తామన్నారు. ఆ 1,000 ఇళ్లకు ఎప్పుడు రూపకల్పన చేసుకుంటామో.. ఏమో.. చివరి సంవత్సరం కాబట్టి మీరు అదనంగా మరొక 1,000 లేక 1500 ఇళ్లను కనీసం గెలిచిన శాసన సభ్యులకు ఇవ్వకపోతే, ఓడిపోయిన శాసన సభ్యులు చెబితే 2,000/3000 ఇళ్లను ఇస్తున్నారు. గెలిచిన పాపానికి మరొక 1,000 లేక 1500 ఇళ్లను అదనంగా కేటాయిస్తే బాగుంటుంది.

ముఖ్యమంత్రి గారికి మేము లెటర్ ఇచ్చాము. పాపం ఆయన ప్రాసెస్ కూడా చేశారు. కాబట్టి బలహీన వర్గాలకు సంబంధించిన ఇళ్లను, తీర ప్రాంతంలో ఇల్లు కట్టాలంటే ఇసుక, రాయి తోలడానికి దాదాపు రూ.25,000 ఖర్చు వస్తుంది. ఎవరైనా పొరపాటున తెలియక ఇసుక తోలుకుంటుంటే, దళితులకు సంబంధించిన ట్రాక్టర్ దొరికితే రూ.10,000 ఫైన్ వేస్తున్నారు. ఎప్పుడూ నేను పోలీస్ స్టేషన్‌కి వెళ్లలేదు, మొన్న వెళ్లాను. కాబట్టి నేను ఏమంటున్నానంటే దళితులు, బీసీలు, మైనారిటీలు, బడుగు బలహీన వర్గాల వారు ఎవరైతే ఇందిరమ్మ గృహ నిర్మాణం నిమిత్తం ఇసుకను ఉపయోగించుకుంటున్నారో వాళ్లందరికీ ఉచితంగా ఇసుకను తీసుకుపోవడానికి అవకాశం కల్పించాలి. ప్రభుత్వం నిర్దిష్టమైన ఆదేశాలను జారీ చేయాలి. అలాగే మరుగుదొడ్లకు రూ.10,000 మంజూరు చేస్తున్నాము. వాటి నిర్మాణానికి కూడా ఇసుక అవసరం. ఆ ఇసుకను పొరపాటున తెల్లవారు జామున వెళ్లి తెచ్చుకుందామంటే మార్గమధ్యలో పట్టుకుంటే హైకోర్టు రూ.18,000 ఫైన్ వేస్తుంది.

మ. 2.20

ఇసుక ఖరీదు రూ.2,000 అయినప్పటికీ ఫైన్ మాత్రం ఎక్కువగా్న వేస్తున్నారు. శనివారం, ఆదివారం ప్రభుత్వ ఆఫీసులు ఉండవు కాబట్టి అనుమతి కోసం ఎండీఓ ఆఫీసుకెళ్లాలంటే ఇబ్బంది ఎదురవుతున్నది కనుక గ్రామ కార్యదర్శి అనుమతిస్తే తహశీల్దార్ దగ్గరికి వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇసుక తెచ్చుకునే విధంగా అనుమతులు మంజూరు చెయ్యాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్‌లో రేషన్‌కార్డులను తొలగించారు. రేషన్‌కార్డుల గురించి మండలానికి 2,500 అర్జీలు వచ్చాయి. మన దగ్గర జరిగిందేమిటంటే 2005లో కంప్యూటర్ ఓపెన్ అయింది. ఇప్పుడు 2013 కాబట్టి

కంప్యూటర్ ఓపెన్ అవుతుంది. గతంలో తొలగించిన రేషన్ కార్డులను మళ్లీ ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టాలని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను.

అంతే కాకుండా "రచ్చబండ" కార్యక్రమంలో మంజూరుచేసిన ఇండ్ల గురించి, మౌలిక సదుపాయాల గురించి కూడా తేల్చాలి. గతంలో మండుటెండను సైతం లెక్కచేయకుండా రచ్చబండ కార్యక్రమానికి వెళ్లాము. కనీసం వచ్చే రచ్చబండ కార్యక్రమంలోనైనా మౌలిక సదుపాయాలు, ఇండ్లు మంజూరు చేశామని ప్రభుత్వం స్పష్టం చెయ్యాలి. మేం ఎప్పుడు అడిగినా కంప్యూటర్‌లో అప్‌లోడ్ చేశామని చెబుతారు. అప్‌లోడ్ చెయ్యడం కాదు, అప్‌లోడ్ చేసుకున్న దానిని ఎప్పుడు డౌన్‌లోడ్ చేస్తారు, ఎప్పుడు ఆదేశాలిస్తారు? ఎప్పుడు వారి కోరికలు తీరుస్తారనేది తెలియపరచాలని ప్రధానంగా ఈరోజు మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్‌కు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ వ్యతిరేకం కాదు. సభను అడ్డుకోవాలనే ఆలోచన కూడా మాకు లేదు. ఈ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీన వర్గాల వారందరూ అభివృద్ధిలోకి రావాలని కోరుకునే పరిస్థితుల్లో మేం ఉన్నాము కాబట్టి ఆ అప్రతిష్ట మాకు కలగకుండా చేయాలని కోరుతున్నాను. వంద కుల సంఘాలు కలిసి అనర్గళంగా మాట్లాడి ఒక ఉద్యమ స్ఫూర్తితో ఇందిరాపార్క్ దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అన్ని పార్టీల సభ్యులు వెళ్లారు. దానికి మా నాయకుడు చంద్రబాబు నాయుడుగారితోబాటుగా మేం కూడా వెళ్లాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ప్రసాద్ గారూ ఒక్క నిమిషం. Yes, Galla Aruna Kumari Garu.

శ్రీమతి గల్లా అరుణ కుమారి: అధ్యక్షా, ఇందిరమ్మ గృహాలకు ఉపయోగించే ఇసుకను ఉచితంగా సరఫరా చెయ్యాలనే పాలసీ పెట్టాము. సంబంధిత జీఓలు కూడా అందరికీ పంపించాము. ఇందిరమ్మ గృహాలకు ఉపయోగించే ఇసుక గురించి తహశీల్దార్‌కి అప్లై చేసుకుంటే వాళ్లు పర్మిషన్ ఇస్తారు.

శ్రీ బల్లి దుర్గా ప్రసాదరావు: ఇప్పటివరకు నేను పోలీసు స్టేషన్‌కి వెళ్లలేదని చెప్పాను. మొన్నటి రోజున కూడా ఎందుకు వెళ్లానంటే ముగ్గురు దళితులు ఇసుకను అక్రమంగా తరలించారని కేసు పెడితే నేను వెళ్లాను. అక్రమంగా ఇసుక తరలిస్తుంటే పట్టుకునే అధికారం ఎంపీడీవో, తహశీల్దార్, సి.ఐకి ఉండాలి. ఇందిరమ్మ గృహం కానీ, మరుగుదొడ్డి గాని మంజూరైన వారి దగ్గర తహీశీల్దార్ గారి ఆర్డర్ ఉంటే సులభతరమవుతుంది. రాష్ట్రంలో ఇసుక మాఫియా జరుగుతున్నది. తమిళనాడు రాష్ట్రానికి రోజుకు 200 లారీల ఇసుకను పంపిస్తున్నారు. పెద్ద చేపలను వదిలిపెట్టి చిన్న చేపలను పట్టుకోవద్దని మనవి చేస్తున్నాను. వాళ్లను పట్టుకోవలసిన బాధ్యత ప్రభుత్వానిది.

మేడం గారు ఇందిరమ్మ గృహాలకు సంబంధించిన ఇసుక గురించి పాలసీ పెట్టామన్నారు, చాలా సంతోషం. నేనేమంటున్నానంటే మా దగ్గర చాలా చోట్ల నదీపరీవాహక ప్రాంతాలున్నాయి కాబట్టి అక్కడ

ఆక్షన్ వేస్తే ప్రభుత్వానికి కూడా రెవెన్యూ వస్తుంది. వాటిని ఆక్షన్ వేయనందువలన ఇసుక అక్రమ తరలింపు జరుగుతున్నది. ఇసుక అక్రమ తరలింపుకు సంబంధించి కూడా మేడం గారికి అర్జీలు ఇచ్చాను. ప్రధానంగా ఎస్సీలందరికీ గృహవసతి కల్పించే విషయంలో కొంత లిబరల్‌గా వ్యవహరించాలి. ఎందుకంటే జనాభా పెరిగిపోయింది. 2004, 2005, 2006లో మంజూరు చేసిన గృహాలే ఇంకా పూర్తి కాలేదు కాబట్టి వాటిని త్వరగా పూర్తి చేయాలి. వీటికి సంబంధించి హౌసింగ్ శాఖను ఒక కంపారిటివ్ స్టేట్‌మెంట్‌ను తయారు చెయ్యమని కోరుతున్నాను. ఏది ఏమైనప్పటికీ బడుగు, బలహీన వర్గాలకు, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన గృహాలు మంజూరు చెయ్యాలి. మా జిల్లాలో 46,000 ఇందిరమ్మ ఇండ్లకు ఆన్‌లైన్ చేస్తే కేవలం 20,000 మాత్రమే మంజూరు చేశారు. ఇంకా 26,000 గృహాలు మంజూరు చేయాల్సి ఉన్నది కాబట్టి పెద్ద మనసు చేసుకొని 2013లోనే ముఖ్యమంత్రి గారు మంజూరు చేయాలి. బొత్స సత్యనారాయణ గారు ఇందిరమ్మ గృహానికి లక్ష రూపాయలు ఇస్తామని చెప్పారు కాబట్టి వారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ప్రధానంగా హౌసింగ్ కోటా కూడా పెంచాలని నేను మనవి చేస్తున్నాను. మీరు గిరిజనులకు IAY కార్డ్సునిచ్చి దళితులకు ఆపేస్తే ఎట్లా? రెసిడెన్షియల్ పాఠశాలలు కూడా చాలా వరకు శిథిలావస్థలో ఉన్నాయి కాబట్టి వాటి గురించి కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా స్థలం బాగా ఉన్నటువంటి చిల్లకూరు రెసిడెన్షియల్ పాఠశాలలో డిగ్రీ కాలేజీని ఏర్పాటుచేయాలని ముఖ్యమంత్రి గారు మా జిల్లా పర్యటను వచ్చినప్పుడు విన్నవించాం. దీని గురించి మార్చి మూడో తారీఖున ముఖ్యమంత్రి గారికి అర్జీ ఇచ్చాము. సంబంధిత అధికారులు ఏమంటున్నారంటే మీరు రెండు సంవత్సరాలు ముందే అడగాల్సింది అన్నారు. మేం రెండు నెలల ముందు అడిగినప్పటికీ ప్రాసెస్ చెయ్యలేకపోతే రెండు సంవత్సరాల ముందు అడిగితే మాత్రం చేస్తారా? అదే విధంగా మా జిల్లాకు ఎస్టీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేశారు. మనం చేసే కార్యక్రమం హడావిడి లేకుండా నిర్మాణాత్మకంగా, నిర్దుష్టంగా,ప్రయోజనకరంగా అందరికీ ఉపయోగపడే రీతిలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ వచ్చిన తర్వాత మా దళితుల్లో, గిరిజనుల్లో వెలుగొచ్చిందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆ విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. "ఇందిరమ్మ కలలు" కింద గ్రామీణ ప్రాంతాలకు మేం వెళ్లినప్పుడు వారు సైడ్ డ్రెయిన్స్ అడుగుతున్నారు. అందులో నాలుగుంటే కనీసం ఒక్కటైనా ఇవ్వండి. అదే విధంగా అంగన్‌వాడీ స్కూల్స్ ఆరేడు అడుగుతున్నారు కాబట్టి కనీసం ఒక్కటైనా ఇవ్వండి. అదే విధంగా సమాజ వికాస మందిరాలు నాలుగైదు అడుగుతున్నారు కాబట్టి కనీసం ఒక్కటైనా ఇవ్వండి. త్వరలో మళ్లీ రచ్చబండ కార్యక్రమం మొదలు పెట్టబోతున్నారు కాబట్టి రచ్చబండ కార్యక్రమం పూర్తి అయ్యేలోపు రేషన్‌కార్డులను ఇవ్వాలని కోరుతున్నాను.

మ.2.30

ఇది ప్రభుత్వానికి, శాసన సభ్యులందరికీ కూడా మంచి కార్యక్రమమే, రేపు జరగబోయే రచ్చబండ కార్యక్రమం పూర్తియ్యేలోగా రేషన్‌కార్డులు ఇచ్చే కార్యక్రమం ప్రజలనుండి ఎటువంటి అసంతృప్తి, వ్యతిరేకతలు, లేకుండా అమలయ్యేలా కృషిచేయాలని కోరుతున్నాను. అదే విధంగా ప్రభుత్వం ఇదివరకే ఇవ్వబడిన పాత హామీలన్నీ కూడా నెరవేర్చే విధంగా కృషిచేయాలని కోరుతున్నాను. రచ్చబండ కార్యక్రమం సజావుగా, ప్రశాంతంగా, మంచి వాతావరణంలో జరిగేటట్లు, ప్రత్యేకించి గృహనిర్మాణాలు కానీ, ఎస్‌సీ, ఎస్‌టీ సబ్‌ప్లాన్ అమలు తీరు విషయమై అత్యంత ప్రాముఖ్యత, ప్రాధాన్యత, ప్రాచుర్యత లభించేటట్లు, మరియు ముఖ్యమంత్రి గారికి కూడా మంచి పేరు వచ్చేటట్లు ఈ కార్యక్రమాలు జరుపుటకు శాంక్షన్‌లు అన్నీ ఇవ్వవలసిందిగా మీ ద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

## ప్రకటన

## 18వ తేదీ సాయంత్రం ప్రభుత్వ బిల్లులపై చర్చించుట గురించి

MR.DEPUTY SPEAKER:“ I am to announce to the House that the following Bills will be taken up by the Assembly in the evening sitting on tomorrow, the 18th June,2013 and the amendments to the Bills will be received upto 5.00 P.M. today”.

1. The Andhra Pradesh Education (Amendment) Bill, 2012 (L.A. Bill NO. 13 of 2012)

2. The Jawaharlal Nehru Technological Universities (Amendment) Bill, 2012, (L.A.Bill No. 14 of 2012)

3. Sri Venkateshwara Institute of Medical Sciences University (Amendment) Bill, 2013 (L.A. Bill No.1 of 2013)

4. The Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2013 (L.A. Bill No.6 of 2013).

5. The Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employment (Amendment) Bill, 2013 (L.A. Bill No.7 of 2013)

6. The Andhra Pradesh Public Safety (Measures) Enforcement Bill, 2013 (L.A.Bill No.8 of 2013)

7. The Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2013 (L.A. Bill No.9 of 2013)”.

The House is adjourned to meet again at 9.00 a.m. on Tuesday.

(The House then adjourned at 2.34 P.M. to meet again at 9.00 A.M. on Tuesday , the 18th June, 2013.**).**